www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

శనివారం | 15-3-2025 | సంపుటి: 14 | సంచిక: 338 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

RNI No.APTEL 2010/33400
ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక
విలేకరులు కావలేను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503



## సీఎం రేవంత్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డిపై పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలుచేసిన రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని శంభీపూర్‌రాజు, వివేకానంద, మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పట్ల కనీస గౌరవ మర్యాదలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేంద్రానికి దక్షిణాది రాష్ట్రాలపై ఎటువంటి కుట్ర, కక్ష లేదు

::: బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్



## గ్రూప్-3లోనూ పురుషులే 'టాప్'

- మొదటి పది ర్యాంకుల్లో ఒక్కరే మహిళ
- టాప్ 92 ర్యాంకుల్లో పది మంది మహిళలకే చోటు
- గ్రూప్-3 మార్కులు, జీఆర్ఎల్ విడుదల చేసిన టీజీపీఎస్సీ
- దరఖాస్తులు 5,36,400.. పరీక్ష రాసినవారు 2,67,921 మంది
- 18,364 మంది అనర్హత. 2,49,557 మంది జీఆర్ఎల్ విడుదల
- గ్రూప్-1, 2, 3లోనూ టాపర్లుగా నిలిచిన కొందరు అభ్యర్థులు
- దీంతో కొన్ని కిందిస్థాయి పోస్టులు మిగిలిపోయే అవకాశం



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 కొలువుల భర్తీ కోసం నిర్వహించిన అర్హత పరీక్షల ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) శుక్రవారం విడుదల చేసింది. గ్రూప్-2 లాగే గ్రూప్-3 పరీక్షల్లోనూ పురుషులే ఆధిపత్యం కనబరిచారు. ఈ ఫలితాల్లో టాప్ 10 ర్యాంకుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. టాప్ 92లో పది మంది మహిళలు మాత్రమే నిలిచారు. మొత్తం 450 మార్కులకు గాను మొదటి ర్యాంకు సాధించిన వ్యక్తి 339.239 మార్కులు సాధించాడు. గ్రూప్-2లో టాప్ 31 ర్యాంకుల్లో ఒక్క మహిళ కూడా లేని విషయం తెలిసిందే. 18 వేల మందికి అనర్హత మొత్తం 1,388 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 30 డిసెంబర్, 2022లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉద్యోగాల కోసం 5,36,400 మంది దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో పరీక్షులు నిర్వహించారు. గ్రూప్-3లో మూడు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 150 మార్కులు. ఈ పరీుక్షల ఫలితాలు, జనరల్ ర్యాంకింగ్ లిస్టు(జీఆర్ఎల్), మాస్టర్ క్వశ్చన్ పేపర్లు, ఫైనల్ కీ, ఓఎంఆర్ షీట్ స్కాన్డ్ కాపీలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో

(మిగతా 2వ పేజీలో)



## సర్కారుపై ఏమాత్రం వెనక్కి తగ్గొద్దు!

- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్
- అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని పార్టీ నేతలకు కేసీఆర్ ఆదేశం... బయటికి పంపితే వివిధ రూపాల్లో నిరసన తెలపాలి
- 22న చెన్నైలో జరిగే భేటీలో తెలంగాణపై కేంద్ర వివక్షను ప్రశ్నించాలి
- పార్టీ రజతోత్సవాల కోసం భారీగా ఏర్పాట్లు చేయాలని సూచన
- ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌తో కేటీఆర్ సమావేశం

హైదరాబాద్: శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం నుంచి ఎంత ఒత్తిడి ఎదురైనా ప్రధాన ప్రతిపక్షంగా బలంగా గొంతు వినిపించాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు పార్టీ నేతలను ఆదేశించారు. ప్రభుత్వం పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఆయుధంగా

(మిగతా 2వ పేజీలో)

# నేడు అసెంబ్లీకి కీలక బిల్లులు

## బిసి రిజర్వేషన్లు, ఎస్‌సి వర్గీకరణపై బిల్లులు ప్రవేశపెట్టనున్న మంత్రులు

- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే తీర్మానంపై మాట్లాడనున్న సిఎం రేవంత్
- కీలక బిల్లులపై 17,18 తేదీల్లో చర్చ



హైదరాబాద్ : గవర్నర్ ప్ర సంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై శ నివారం ఉదయం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం సభలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. అలాగే సభలో పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ సవరణ బిల్లు 2025ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించనున్నట్లు శాసనసభ కార్యాలయం విడుదల చేసిన బులిటన్ లో పేర్కొంది. ఈనె 16న ఆదివారం శాసనసభకు సెలవు. 17, 18 తే దీల్లో రెండు రోజుల పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై చర్చిస్తారు. అనంతరం వీటి అమలుకు కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నది. ఆతర్వాత ఈ ఆర్థిక సంవత్సరం 2025 -26 వార్షిక బడ్జెట్‌ను 19వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెడతారు. దీ నిని శాసనమండలిలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెడతారు. ఆతర్వాత ఉభయ సభలు ఆరోజు వాయిదా పడతాయి. దీనిపై సభ్యుల అధ్యయనం కోసం 20 వ తేదీన సభకు సెలవు ప్రకటించి తిరిగి 21, 22 తేదీల్లో రాష్ట్ర బడ్జెట్ పద్దులపై చర్చ జరుగనున్నది.

## కిమ్ జోంగ్‌ఉన్‌తో ఇప్పటికీ నాకు మంచి సంబంధాలు ఉన్నాయి: డొనాల్డ్ ట్రంప్

- కిమ్ ఒక అణుశక్తి అన్న డొనాల్డ్ ట్రంప్
- మనం అణ్వాయుధాలను తగ్గించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య
- ఉత్తరకొరియా, ఇండియా, పాకిస్థాన్ వద్ద కూడా అణ్వాయుధాలు ఉన్నాయన్న ట్రంప్



ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కిమ్ తో తనకు ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కానీ, కిమ్ ఒక అణుశక్తి అని వ్యాఖ్యానించారు. ఏం జరుగుతుందో చూద్దామని అన్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన

(మిగతా 2వ పేజీలో)



## ఉద్యోగాల కంటే నిరుద్యోగులు ఎన్నో రెట్లు ఎక్కువ

- ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పారదర్శకత పాటించాల్సిందే
- కొందరి స్వలాభం కోసం ఇతరులు నష్టపోవడానికి వీల్లేదు : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: దేశంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల కంటే వాటిని ఆశించే నిరుద్యోగులు ఎన్నో రెట్ల ఎక్కువగా ఉన్నారని సుప్రీంకోర్టు వెల్లడించింది. వాస్తవ పరిస్థితి ఇదేనని పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఆయా ఉద్యోగాలు కచ్చితంగా అర్హులకే దక్కేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. వ్యవస్థపై

(మిగతా 2వ పేజీలో)

## మనం నిలదొక్కుకోవడమే కాదు... 4 దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం

- జనసేన 12వ ఆవిర్భావ సభ
- పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద జయకేతనం సభ
- పవన్ కల్యాణ్ ఆవేశపూరిత ప్రసంగం



జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడ వద్ద నిర్వహించారు. ఈ సభలో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. 2014లో అన్నీ తానై పార్టీ పెట్టానని, అనేక కష్టాలను ఎదుర్కొని ప్రస్థానం కొనసాగించానని వెల్లడించారు. 2019లో ఎన్నికల్లో పోటీ చేశామని... ఓడిపోయినా అడుగు ముందుకే వేశామని అన్నారు. "మనం నిలబడ్డాం... పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం... మనం నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు, జబ్బలు చరిచారు, తొడలు కొట్టారు, మన ఆడపడుచులను అవమానించారు, ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయం అని మన జనసైనికులు, వీరమహిళలు అడిగితే, గొంతెత్తితే వాళ్లపై కేసులు పెట్టారు, జైళ్లలో పెట్టారు. నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న టీడీపీ నాయకుడ్ని అక్రమ కేసుల్లో జైల్లో బంధించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, వారి సీనియర్ నేతలను రోడ్డు మీదికి రావాలంటే

(మిగతా 2వ పేజీలో)




## మార్చిలోనే మండుతోంది..

- 40 డిగ్రీల పైకి చేరుకున్న ఉష్ణోగ్రతలు హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతుందని వెల్లడి
- రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని వెల్లడి
- హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతోందన్న వాతావరణ కేంద్రం



## ఐస్‌క్రీమ్, కుల్ఫీలో గంజాయిని కలిపి విక్రయం.. హైదరాబాద్‌లో ఒకరి అరెస్ట్

- నిందితుడిని అరెస్టు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు
- దూల్‌పేటలో హెూలీ వేడుకలో గంజాయి ఐస్‌క్రీం, కుల్ఫీ విక్రయం
- గంజాయి బర్ఫీ, గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

# గ్రూప్-3లోనూ పురుషులే 'టాప్'

ఉంచింది. ఈ పరీక్షలకు 2,67,921 హాజరుకాగా, వీరిలో ఏకంగా 18,364 మంది అనర్హతకు గురయ్యారు. దీంతో జీఆర్‌ఎల్‌లో 2,49,557 మంది అభ్యర్థుల వివరాలు మాత్రమే ఉన్నాయి. అభ్యర్థులు వారి టీజీపీఎస్సీ ఐడీ, హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో కమిషన్ వెబ్‌సైట్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు. తాజాగా విడుదుల చేసిన ఫైనల్ కీపై ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించబోమని కమిషన్ స్పష్టం చేసింది. జీఆర్‌ఎల్ ఆధారంగా ధ్రువపత్రాల పరిశీలన కోసం ప్రాథమిక ఎంపిక జాబితా రూపొందిస్తామని తెలిపింది. నోటిఫికేషన్‌లో నిర్దేశించిన విధంగా అభ్యర్థులు వారి ఒరిజినల్ ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించింది. సాంకేతిక సమస్యలకు సంబంధించిన సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌డెస్క్ ఫోన్ నంబర్లు 040-23542185, 040-2354-2187లలో సంప్రదించాలని, లేదా 'హెల్ప్‌డెస్క్(ఎట్)టీఎస్‌పీఎస్సీ.జీఓవీ.ఇన్'లో ఈమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 మార్కులు విడుదల చేసిన టీజీపీఎస్సీ... 11న గ్రూప్-2 ఫలితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా గ్రూప్-3 జీఆర్‌ఎల్ విడుదల చేసిున కమిషన్.. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షల తుది ఫలితాలను 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పరీక్షల తుది ఫలితాలను 19న ప్రకటించనుంది. కాగా, గ్రూప్-3 జీఆర్‌ఎల్‌లో అభ్యర్థి ర్యాంకు, హాల్ టికెుట్ నంబర్, సాధించిన మార్కులు మాత్రమే ఉన్నాయి.



### పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం

గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 కొలువులకు సంబయిధించిన పరీక్షల ఫలితాలను టీజీపీఎస్సీ వరుసుగా విడుదల చేసింది. అయితే, ఈ మూడు కేటగిరీల్లోనూ టాపర్లుగా నిలిచినవారు ఎక్కువ మందే ఉున్నారని సమాచారం. అదేవిధంగా ఇప్పటికే గ్రూము%-ఋ%4 ఉద్యోగాల్లో చేరిన కొందరు గ్రూప్-3లోనూ అర్హత సాధించారు. వీరిలో చాలామంది గ్రూప్-1 ఉద్యోగాల్లో లేదంటే గ్రూప్-2 ఉద్యోగాల్లో చేరుతారు. దీంతో గ్రూప్-3లో కొన్ని పోస్టులు మిగిలిపోయే అవకాశం ఉందని అంటున్నారు. అదే సమయంలో గ్రూప్-4 ఉద్యోగం చేస్తూ గ్రూప్-3 పోస్టు సాధించినవారు.. ప్రస్తుతం చేస్తున్న గ్రూప్-4 ఉద్యోగాలను వదిలేసే అవకాశమే ఎక్కువ. దీంతో పలు కేటగిరీల్లో కొన్ని పోస్టులు మిగిలిపోయే అవకాశం ఉందని సమాచారం.

### గ్రూప్-3 స్టేట్ టాపర్ అర్జున్‌రెడ్డి గ్రూప్-2లోనూ 18వ ర్యాంకు

పాపన్నపేట (మెదక్): గ్రూప్- 3 పరీక్షల్లో స్టేట్ టాపర్‌గా మెదక్ జిల్లా పాపన్నపేటకు చెందిన అర్జున్‌రెడ్డి నిలిచారు. శుక్రవారం టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో 450 మార్కులకు గాను ఆయన 339.239 మార్కులు సాధించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్- 2 ఫలితాల్లో కూడా అర్జున్‌రెడ్డికి స్టేట్ 18వ ర్యాంకు రావటం విశేషం. ఇంజనీరింగ్ పూర్తి చేసిన అర్జున్‌రెడ్డి.. ప్రస్తుతం హవేలిఘనపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ, మెదక్ కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నాడు. గ్రూప్-2 పోస్టుకు ప్రాధాన్యం ఇస్తానని అర్జున్‌రెడ్డి తెలిపారు.

### గ్రూప్-3, గ్రూప్-2లో మహిళా టాపర్ ఒక్కరే

సాక్షి, హైదరాబాద్: గ్రూప్-3 పరీక్ష ఫలితాల్లో మహిళా విభాగంలో డాక్టర్ వినీషారెడ్డి మహిళా విభాగంలో టాపర్‌గా నిలిచారు. మొత్తం 450 మార్కులకు గాను ఆమె 325.157 మార్కులు సాధించి 8వ ర్యాంకు సొంతం చేసుకున్నారు. గ్రూప్-2 ఫలితాల్లోనూ మహిళల విభాగంలో ఆమే టాపర్ కావటం విశేషం. సీడీపీఓ పరీక్షల్లో సైతం వినీషారెడ్డి స్టేట్ టాపర్‌గా నిలిచారు. గ్రూప్-1 పరీక్షలో కూడా మంచి మార్కులు సాధించారు. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే సొంతంగా పరీక్షలకు సిద్ధమైనట్లు ఆమె తెలిపారు. తన లక్ష్యం ఐఏఎస్ ఉద్యోగం సాధించటమేనని చెప్పారు.

### 3-7-27-27 పోటీ పరీక్షల్లో చంద్రకాంత్ ర్యాంకులివి

శంకర్‌పల్లి: రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు చంద్రకాంత్ పోటీ పరీక్షల్లో సత్తాచాటారు. గ్రూుప్-2, గ్రూప్-3, గ్రూప్-4, జూనియర్ లెక్చరర్‌పరీక్షల్లో అత్యుత్తుమ ర్యాంకులు సాధించాడు. శుక్రవారం విడుదలైన గ్రూప్-3 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంక్ సాధించిన చంద్రకాంత్, ఈ నెల 11 వెల్లడైన గ్రూప్-2 ఫలితాల్లోనూ రాష్ట్ర స్థాయిలో 27వ ర్యాంకు సాధించాడు. కొన్నాళ్ల క్రితం ప్రకటించిన గ్రూప్-4 పరీక్షల్లోనూ ఇతడు 27 ర్యాంకు సాధించటం విశేషం. అంతేకాదు, జూనియర్ లెక్చరర్ పరీక్షల్లో కూడా స్టేట్ 3వ ర్యాంకు సొంతం చేసుకొని ప్రశంసలు పొందాడు. ఈ నెల 12న రవీంద్రభారతిలో సీఎం చేతుల మీదుగా జేఎల్ ఉద్యోగ నియామక పత్రం అందుకున్నాడు.

# సర్కారుపై ఏమాత్రం వెనక్కి తగ్గొద్దు!

ఎంచుకుందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ సభ్యులంతా అసెంబ్లీ సమావేశాలకు క్రమం తప్పకుండా వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని స్పష్టం చేశారు. ఒకవేళ అసెంబ్లీ నుంచి బలవంతంగా బయటికి పంపినా వివిధ రూపాల్లో నిరసన తెలపాలని స్పష్టం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌తో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని భావించినా హెూలీ పండుగ నేపథ్యంలో కేటీఆర్ ఒక్కరే వెళ్లినట్టు పార్టీవర్గాలు తెలిపాయి.



### ముందుగా ప్లాన్‌చేసుకునే సస్పెన్షన్లు

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మా నంపై చర్చ సందర్భంగా రచ్చ చేసి బీఆర్‌ఎస్ సభ్యులను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ ఎల్పీ భేటీలోనే ప్లాన్ చేసుకున్నారని కేసీఆర్ పేర్కొన్నట్టు తెలిసింది. "అసెంబ్లీ సమావేశాల నుంచి బహిష్కరించడం ద్వారా ప్రజా సమస్యలు, ఆకాంక్షలు చర్చకు వచ్చే అవకాశం లేకుండా పోతుంది. రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లోని డొల్లతనాన్ని బయట పెట్టేందుకు సమావేశాలను ఉపయోగించుకోవాలి. దూషణలు, పరస్పర విమర్శల జోలికి వెళ్లకుండా పూర్తి అధారాలు, అంకెలతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలి"అని సూచించినట్టు సమాచారం.

### పార్టీ రజతోత్సవాలపైనా చర్చ

బీఆర్‌ఎస్ రజతోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా కేసీఆర్ పలు సూచనలు చేశారు. వరంగల్‌లో ఏప్రిల్ 27న నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఇప్పటికే దృష్టి సారించారు. ఆ సభను విజయవంతం చేసేందుకు జరగాల్సిన కసరత్తు, నియోజకవర్గాల వారీ గా సన్నాహక సమావేశాలు, సన్నాహక కమిటీల ఏర్పాటు వంటి అంశాలపైనా కేటీఆర్‌కు కేసీఆర్ ప లు సూచనలు చేశారు. ఏర్పాట్లకు సంబంధించి త్వ రలో కేటీఆర్ అన్ని జిల్లాల ముఖ్య నేతలతో ఒక ప్ర త్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

### 22న డీఎంకే భేటీకి కేటీఆర్

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఈ నెల 22న చెన్నైలో జరిగే దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష భేటీకి హాజరుకావాల్సిందిగా కేటీఆర్‌ను కేసీఆర్ ఆదేశించారు. ఆ భేటీలో బీఆర్‌ఎస్ పక్షాన ప్రస్తావించాల్సిన అంశాలు, పోరాట రూపాలు, ఐక్యకార్యాచరణ, అవలంబించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూపుతున్న వివక్ష, దానిపై బీఆర్‌ఎస్ చేసిన పోరాటాలను కూడా ప్రస్తావించాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజన, నిధుల పంపిణీలో వివక్ష, దేశ ఆర్థిక వ్యవస్థకు దక్షిణాది రాష్ట్రాలు చేస్తున్న కంట్రిబ్యూషన్ తదితరాలపైనా దిశానిర్దేశం చేశారు.

# బీజేపీ నేతలతో రేవంత్ రహస్య భేటీల మర్మమేమి?: కేటీఆర్

హైదరాబాద్: "గల్లీలో హెూదాను మరిచి తిట్లు.. ఢిల్లీలో చిట్ చాట్లు" అంటూ సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాలు గడప దాటదు కానీ.. ఢిల్లీలో మాటలు కోటలు దాటుతున్నాయి అంటూ ట్వీట్ చేశారు. నీళ్లు లేక పంటలు ఎండి- పొలాలు బీడువారి అన్నదాతలు అరిగోస పడుతుంటే.. కనీసం సాగునీళ్లపై సమీక్ష లేకుండా ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నావ్ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ నిలదీశారు. "39 సార్లు ఢిల్లీ పోయి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకునుడు తప్ప.. ఢిల్లీ నుంచి సాధించిన పని.. తెచ్చిన రూపాయి లేదు. రాహుల్ గాంధీతో నీ సంబంధాల గురించి తెలంగాణకు ఏం అవసరం.. మీ మధ్య సంబంధం ఉంటే మాకేంటి-ఊడితే మాకేంటి.. తెలంగాణకు ఒరిగేది ఏంటి?. గ్రామ గ్రామాన, గల్లీ గల్లీల్లో మీకు ఓటేసి మోస పోయాం అని జనం చివాట్లు పెడుతుంటే-చీమకుట్టినట్టు కూడా లేని నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నావ్.. మొహం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు.. ఆడ లేక పాతగజ్జెలు అన్నట్లు. హామీల అమలు చేతగాక గాలి మాటలు.. గబ్బు కూతలు." అంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. మరో ట్వీట్‌లో "బీజేపీ నేతలతో కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి రహస్య సమావేశాలా.. సిగ్గు.. సిగ్గు..!. ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి మీటింగులు పెట్టడమేంటి?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదు. ఓ వైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్టు ఫోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ



చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గం. ఏం గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రికి దమ్ముంటే బయటపెట్టాలి" అంటూ కేటీఆర్ సవాల్ విసిరారు. "పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థు లు పిట్టల్లా రాలిపోతున్నా ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని సీఎంకు, ఈ రహస్య సమావేశాలకు మాత్రం టైమ్ దొరకడం క్షమించలేని ద్రోహం. కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులున్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన రేవంత్ రెడ్డిపై చర్య తీసుకునే ధైర్యం ఉన్నదా?. అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే చీఫ్ మినిస్టర్ బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదు. రెండు ఢిల్లీ పార్టీలకు కర్రుగాల్చి వాతపెట్టడి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మనం నిలదొక్కుకోవడమే కాదు... 4 దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం

భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడ్ని అయితే వారు తిట్టని తిట్టు లేదు, చేయని అవమానం లేదు, చేయని కుట్ర లేదు. అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి చరిచిన ఆ తొడలను బద్దలు కొట్టాం. ఏపీ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలతోటి, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతోటి అడుగుపెట్టాం. దేశం అంతా తలతిప్పి చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించాం... ఇవాళ జయకేతనం ఎగరేస్తున్నాం.... జై జనసేన" అంటూ పవన్ ప్రసంగించారు.

### తెలంగాణ గడ్డ పునర్జన్మనిచ్చింది: పవన్ కల్యాణ్

జయకేతనం సభలో జనసేనాని పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రస్తావన తీసుకువచ్చారు. జనసేన జన్మస్థలం తెలంగాణ అయితే... ఆంధ్రప్రదేశ్ కర్మస్థలం అని పేర్కొన్నారు. తెలంగాణ కోటి రతనాల వీణ అని కొనియాడారు. ఆ రోజున కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన తనకు కొండగట్టు ఆంజనేయస్వామి దీవెన, తెలంగాణ అన్నదమ్ముల దీవెన, తనను ప్రేమించే ప్రజలందరి దీవెన ఉన్నాయని... తద్వారా తెలంగాణ భూమి తనకు పునర్జన్మనిచ్చిందని వివరించారు. అలాంటి తెలంగాణ నేల తల్లికి హృదయపూర్వక వందనాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. బండినెక బండికట్టి అంటూ కాలికి గజ్జెకట్టిన వాడు, నేను కనిపిస్తే ఎలా ఉన్నావురా తమ్మీ అని ఆప్యాయంగా పలకరించే మన మధ్య లేని నా అన్న, మన గద్దరన్న నేల నుంచి వచ్చిన తెలంగాణ జనసైనికులకు, వీర మహిళలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మా ఆడపడుచులు, మా వీరమహిళల పోరాట స్ఫూర్తి మరువలేను. మీరు అందరి దృష్టిలో రాణి రుద్రమ్మలు. సూర్యభగవానుడి లేలేత కిరణాలు మా వీరమహిళలు... తేడా వస్తే కాల్చి ఖతమ్ చేసే లేజర్ బీమ్ లు మా జనసేన వీరమహిళలు. మీకు నేను రుణపడి ఉంటాను. జనసేన పుట్టింది తెలంగాణ గడ్డపైనే" అని పవన్ కల్యాణ్ వివరించారు.

### తమిళనాడుతో సహా భారతదేశం అంతటికీ కావాల్సింది రెండు భాషలు కాదు... బహు భాషలు కావాలి: పవన్ కల్యాణ్

జనసేన 12వ ఆవిర్భావ సభలో పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలు భాషల్లో ప్రసంగించారు. తద్వారా, ఆయా రాష్ట్రాల్లోని తన అభిమానులను అలరించారు. ఇవాళ సీనియర్ నాయకుడు కొణతాల చెప్పినట్టుగా... నేడు హెూలీ పండుగ రోజు, జనసేన జయకేతనం సభ ఒక్కరోజే రావడం యాదృచ్ఛికం కాదు... అది భగవంతుడి నిర్ణయం అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ తనకు అభిమానులు ఉన్నారని వెల్లడించారు. ఇటీవల తాను తమిళనాడులో షణ్ముఖ యాత్ర చేసినప్పుడు మీ ప్రసంగాలు చూస్తుంటాం అని అక్కడి వారు చెప్పారని వెల్లడించారు. మహారాష్ట్రలో పర్యటించాలని దేవేంద్ర ఫడ్నవీస్ కోరారని, హర్యానాలోనూ పర్యటించాలని కోరారని వివరించారు. ఎన్డీఏ కూటమి కోసం తాను మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని... తాను ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో ఒక్కటి తప్ప అన్ని చోట్లా కూటమి గెలిచిందని తెలిపారు. ఈ క్రమంలో పవన్ హిందీ, తమిళం, మరాఠీ, కన్నడ భాషల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా తమిళనాడు వర్సెస్ కేంద్ర ప్రభుత్వం మధ్య నెలకొన్న భాషా వివాదంపై పరోక్షంగా స్పందించారు. తమిళనాడుతో సహా భారతదేశమంతటికీ రెండు భాషలు కాదని బహుభాషలు ఉండాలని అభిలషించారు. ప్రజల మధ్య పరస్పర ప్రేమాభిమానాలు ఉండాలంటే భారతదేశానికి బహుభాషా విధానమే మంచిదని అభిప్రాయపడ్డారు. బోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదం చేశారు.

## మార్చిలోనే మండుతోంది..

తెలంగాణలో ఉష్ణోగ్రతలు మార్చి నెలలోనే 40 డిగ్రీల పైకి చేరుకున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపింది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతున్నట్లు వెల్లడించింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉన్నట్లు పేర్కొంది. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది. శనివారం మరో ఏడు జిల్లాల్లోను 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, ఈ జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని తెలిపింది.

## ఐస్‌క్రీమ్, కుల్ఫీలో గంజాయిని కలిపి విక్రయం... హైదరాబాద్‌లో ఒకరి అరెస్ట్

హైదరాబాద్‌లోని దూల్‌పేటలో హెూలీ వేడుకల ముసుగులో గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు ఐస్‌క్రీమ్ వంటి తినే పదార్థాల్లో గంజాయిని కలిపి విక్రయిస్తున్నాడు. లోయర్ దూల్‌పేటలోని మల్చిపురాలో కుల్ఫీ, ఐస్‌క్రీమ్, బర్ఫీ స్వీటు, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయితో సంబరాలు చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్టీఎఫ్ పోలీసులు దాడులు నిర్వహించారు. 100 కుల్ఫీ, 72 బర్ఫీ స్వీట్లు, కొన్ని సిల్వర్ కోటెడ్ బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఐస్‌క్రీమ్, కుల్ఫీ విక్రయించే నిందితుడు, గంజాయితో వీటిని తయారు చేసినట్లు పోలీసులు గుర్తించారు. గంజాయి బర్ఫీ, చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.

## కిమ్ జోంగ్‌ఉన్‌తో ఇప్పటికీ నాకు మంచి సంబంధాలు ఉన్నాయి: డొనాల్డ్ ట్రంప్

ఈ మేరకు వ్యాఖ్యానించారు. మన దగ్గర చాలా ఆయుధాలు ఉన్నాయని... వాటి శక్తి చాలా ఎక్కువని ట్రంప్ చెప్పారు. మనం అణ్వాయుధాల సంఖ్యను తగ్గించగలిగితే అది గొప్ప విజయం అవుతుందని అన్నారు. అణ్వాయుధాలను తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉత్తరకొరియా, ఇండియా, పాకిస్థాన్ వద్ద కూడా అణ్వాయుధాలు ఉన్నాయని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు ఉత్తరకొరియా అణ్వాయుధాల విధానంలో ఎలాంటి మార్పునైనా సూచిస్తున్నాయా? అనే ప్రశ్నకు వైట్ హౌస్ అధికారి మాట్లాడుతూ... ట్రంప్ తన తొలి పదవీకాలంలో చేసినట్టుగానే ఉత్తరకొరియాను అణ్వాయుధ రహితంగా చేస్తారని చెప్పారు. ట్రంప్ తన తొలి పదవీకాలంలో కిమ్ తో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే.

## ఉద్యోగాల కంటే నిరుద్యోగులు ఎన్నో రెట్లు ఎక్కువ

ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అవకతవకలకు చోటు లేకుండా జాగ్రత్త వహించాలని స్పష్టంచేసింది. ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను సంబంధిత పరీక్ష లేదా ఇంటర్వ్యూ ద్వారానే భర్తీ చేయాలని, అక్రమ మార్గాలు అనుసరించకూడదని తేల్చిచెప్పింది. పరీక్షల్లో అక్రమాలను అరికట్టాలని పేర్కొంది. రాజస్తాన్‌లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో నిబంధనలు పాటించకుండా రాజీపడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులకు కింది కోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజస్తాన్‌లో 2022లో అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) పోస్టుల భర్తీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ఓ సెంటర్‌లో ఒక అభ్యర్థి బదులు మరో అభ్యర్థి(డమ్మీ) హాజరైనట్లు తేలింది. ఇద్దరు అధికారుల ప్రోద్బలంతోనే ఇదంతా జరిగినట్లు విచారణలో గుర్తించారు. ఆ ఇద్దరు అధికారులు రాజస్తాన్ హైకోర్టును ఆశ్రయించడంతో బెయిల్ మంజూరయ్యింది. హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఆర్డర్‌ను సవాలు చేస్తూ రాజస్తాన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కింది కోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వును తోసిపుచ్చింది. రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఈ నెల 7వ తేదీన నిందితులను ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేలాది మంది అభ్యర్థులు పోటీ పడుతుంటారని, వారికి అన్యాయం జరిగేలా ఎవరూ ప్రవర్తించకూడదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. కొందరు స్వలాభం కోసం ఉద్దేశపూర్వకంగా చేసే తప్పులతో ఇతరులు నష్టపోవడానికి వీల్లేదని ఉద్ఘాటించింది. పోటీ పరీక్షల పారదర్శకతను దెబ్బతీయొద్దని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

# సంపాదకీయం

## నియోజకవర్గాల పునర్విభజన అవసరమా?

భారత్‌కు ఇప్పుడు అవసరమైనది ఏమిటి? లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన. ఎంత మాత్రం కాదు. ప్రభుత్వమూ, ప్రజలు ఆలోచించాల్సిన విషయాలలో అది ఆఖరిది అవడం మంచిది. ఆ పునర్విభజన ప్రక్రియన....భారత్‌కు ఇప్పుడు అవసరమైనది ఏమిటి? లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన. ఎంత మాత్రం కాదు. ప్రభుత్వమూ, ప్రజలు ఆలోచించాల్సిన విషయాలలో అది ఆఖరిది అవడం మంచిది. ఆ పునర్విభజన ప్రక్రియను మరో 30 సంవత్సరాల పాటు వాయిదా వేయాలని కోరుతూ తమిళనాడులో అఖిలపక్ష సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కేవలం ఒక రాష్ట్రం లేదా ఒక ప్రాంత ప్రయోజనాలను కాపాడుకునే నిమిత్తం ఆమోదించిన తీర్మానం కాదు అది. జాతీయ సమైక్యతను మరింత పటిష్ఠం చేసేందుకు ఉద్దేశించిన తీర్మానమది. లోక్‌సభా సీట్ల పునః కేటాయింపును శాశ్వతంగా నిలిపివేయడమే భారత్ సమైక్యతను కాపాడుతుంది. దేశ సమైక్యతకు ఎదురయ్యే సవాళ్లన్నిటినీ సమర్థంగా ఎదుర్కొనేందుకు పునర్విభజన నిలిపివేత దోహదం చేస్తుంది. భారత గణతంత్ర రాజ్య సంస్థాపనలో అంతర్ గర్భితంగా ఉన్న 'సమాఖ్య ఒప్పందం'ను గౌరవించేందుకు ఉత్తమ మార్గం లోక్‌సభా సీట్ల ప్రస్తుత కేటాయింపును ఎటువంటి మార్పు లేకుండా యథాతథంగా కొనసాగించడమేబీ రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించిన అధికార %-%భాగస్వామ్య ఒప్పందాన్ని అనుల్లంఘనీయమైనదిగా పరిగణించాలి. దానిపై పునరాలోచన ఎంతమాత్రం అవసరం లేదు. పునర్విభజనను వ్యతిరేకిస్తున్నవారు ఆ ప్రక్రియను శాశ్వతంగా నిలిపివేయాలని కోరడం లేదు. వారు ఒక పరిమిత, లోపభూయిష్ట వాదన చేస్తున్నారు. 'జనాభా నియంత్రణ'లో కొన్ని రాష్ట్రాల సంపూర్ణ విజయాలు, మరికొన్ని రాష్ట్రాల వైఫల్యాల ప్రాతిపదికన చేస్తున్న వాదన అది. రాజ్యాంగంలో అంతస్సూచితమైన, అయితే అనుల్లంఘనీయమైన 'సమాఖ్య ఒప్పందం' భావన భారతీయుల చర్చల్లో ప్రస్తావనకే రావడం లేదు. మన గణతంత్ర రాజ్యం ఏర్పాటై 75 సంవత్సరాలు గడచిన తరువాత ఇప్పుడు సమాఖ్య ఒప్పందం గురించి ఆలోచించడమెందుకు?

సమస్యను స్పష్టంగా అర్థం చేసుకుందాం. వర్తమాన చర్చ, ప్రస్తుత వాదన నియోజకవర్గాల తాజా పునర్విభజనకు సంబంధించిన రెండు అంశాలలో ఒకదానికే పరిమితమయింది. నియమానుసారం పార్లమెంటరీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చి వేయడంపై ఎవరికీ ఆక్షేపణ లేదు. ఒక రాష్ట్ర పరిధిలోని లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చివేయడం లేదా అసెంబ్లీ స్థానాల సంఖ్యను పెంచడం సమాఖ్య సమతౌల్యతను ప్రభావితం చేయవు. అసలు సమస్యేమిటంటే వివిధ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టడమే. యాభై సంవత్సరాల క్రితం రాష్ట్రాలకు కేటాయించే నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించారు. ఆ సంఖ్యను కొనసాగించాలా? లేక మార్చాలా? లేక ఎప్పటికీ యథాతథంగా కొనసాగించాలా? ఈ అంశాలపై నిశిత, నిష్పాక్షిక చర్చ జరగాలి.జనాభా గణన అనంతరం విధిగా జరిగే నియోజక వర్గాల పునర్విభజన 'ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ' అన్న సూత్రం ప్రాతిపదికన జరగాలని రాజ్యాంగ నిబంధన పేర్కొంది. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతి సభ్యుడు ప్రాతినిధ్యం వహించే ఓటర్ల సంఖ్య సమానంగా ఉండి తీరాలని 'ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ' అనే ప్రజాస్వామిక సూత్రం నిర్దేశిస్తుంది. ఈ సూత్రం ఉల్లంఘనకు గురైతే పెద్ద నియోజకవర్గాలలోని ఓటు విలువ చిన్న నియోజకవర్గాలలోని ఓటు విలువ కంటే తక్కువగా ఉంటుంది. ఉదాహరణకు యూపీలో 32 లక్షల మంది ప్రజలకు లోక్‌సభలో ఒక ఎంపీ ఉండగా కేరళలో 18 లక్షల కంటే తక్కువ మందికి లోక్‌సభలో ఒక ఎంపీ ఉన్నాడు. దీనివల్ల కేరళలో ఒక ఓటరుకు, యూపీలోని ఒక ఓటర్ కంటే రెట్టింపు ప్రాధాన్యముంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకేవిధంగా ఉండాలి. మరి అలా ఉన్నదా? లేదు. కనుక ఈ అసంబద్ధతను తొలగించాల్సి ఉన్నది. అయితే చిన్న రాష్ట్రాల విషయంలో రాజ్యాంగం ప్రకారమే ఈ సూత్రం వర్తించదు. ఇందుకు రాజ్యాంగమే వెసులుబాటు కల్పించింది జనాభాలో తమ వాటా కంటే లోక్‌సభలో ఎక్కువమంది ప్రతినిధులను కలిగి ఉండే హక్కు చిన్న రాష్ట్రాలకు రాజ్యాంగం కల్పించింది. ఇటువంటి పరిస్థితులలో 'అసౌష్ఠవ సమాఖ్య విధానం' అమలులో ఉండేందుకు సమాఖ్యలోని వివిధ రాష్ట్రాలకు ప్రత్యేక రాజ్యాంగ విహిత రక్షణలు కల్పించారు.

జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉండాలన్న నిబంధనకు (కొన్ని రాష్ట్రాల విషయంలో) ఇచ్చిన మినహాయింపును ఇప్పుడు ఒక సాధారణ సూత్రంగా పాటించాలి, రాజ్యాంగ నిర్మాతలు చూడలేకపోయిన, ఊహించలేకపోయిన పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే ఆ 'సాధారణీకరణ' ఆవశ్యకత అర్థమవుతుంది. ఇదేమీ జనాభా నియంత్రణ విధాన సాఫల్య వైఫల్యాలకు సంబంధించినది కాదు. జననాల, మరణాల రేట్లు జనసంఖ్యా సంబంధి మార్పులకు అనుగుణంగా ఉంటాయి. ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు లేదా సామాజిక సమూహాలు జనాభా పెరుగుదల శీఘ్రగతిన నిలిచిపోవడం కద్దు. అదొక సహజ పరిణామం.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత జాతి జీవనంలో విభేదాలు, అనైక్యతలు తీవ్రమయ్యాయి.

-ఎడిటర్

## పాకిస్థాన్‌లో రైలు హైజాకర్ల హతం

పాకిస్థాన్‌లో హైజాక్‌కు గురైన జాఫర్ ఎక్స్‌ప్రెసను విడిపించేందుకు చేపట్టిన సైనిక చర్య ముగిసిందని పాకిస్థాన్ ఆర్మీ ప్రకటించింది.పాకిస్థాన్‌లో హైజాక్‌కు గురైన జాఫర్ ఎక్స్‌ప్రెసను విడిపించేందుకు చేపట్టిన సైనిక చర్య ముగిసిందని పాకిస్థాన్ ఆర్మీ ప్రకటించింది. ఈ ఆపరేషన్‌లో మొత్తంగా 33 మంది హైజాకర్లను హతమార్చి వారి చెరలో ఉన్న 346 మంది బందీలను విడిపించినట్లు వెల్లడించింది. ఈ ఉదంతంలో 21 మంది ప్రయాణికులు, 28 మంది సైనికులు మృతి చెందినట్లు వెల్లడించింది. బలోచిస్థాన్ ప్రావిన్సులోని



క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళ్తున్న రైలును మంగళవారం బలోచ్ మిలిటెంట్లు హైజాక్ చేసిన సంగతి తెలిసిందే.

## వ్యోమగాముల రాక మరింత ఆలస్యం.. చివరి నిమిషంలో



అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీత విలియమ్స్, బచ్? విల్మోర్ రాక మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. నాసా-స్పేస్‌ఎక్స్‌లు ప్రయోగించిన క్రూ 10 మిషన్ వాయిదా పడింది. తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీత విలియమ్స్, బచ్ విల్మోర్‌కుల్లీ నిరాశే మిగిలింది.

నాసా మిషన్ వాయిదా పడింది. దీంతో వీరి రాక మరింత ఆలస్యంగా కానుంది. వీరిద్దరు తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకు పోయారు. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా- స్పేస్ ఎక్స్ క్రూ 10 మిషన్‌ను రూపకల్పన చేసంది. ఈ క్రమంలో నలుగురు వ్యోమగాములు ఫాల్కన్ 9 రాకెట్‌లో బయలుదే ందుకు సిద్ధం కాగా.. సాంకేతిక లోపంతో ప్రయోగం నిలిచింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాసా తెలిసింది.మూడోసారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ దాదాపు తొమ్మిది నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. ఆమెతో పాటు వెళ్లిన బచ్ విల్మోర్ కూడా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో వారిని భూమిపైకి తిరిగి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

ఇందులో భాగంగా అమెరికాలోని ఫ్లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరాల్సి ఉండగా హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్యతో ఆ ప్రయత్నం వాయిదా పడింది. సమస్యను పరిష్కరించి ఈ వారంలో మరో ప్రయోగం చేయనున్నట్లు నాసా -స్పేస్‌ఎక్స్ తెలిపింది. దీంతో వ్యోమగాముల రాక మరికొన్ని రోజులు ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది.2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ స్పేస్ షిప్ స్టార్‌లైనర్‌లో సునీత ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీత విలియమ్స్, బచ్ విల్మోర్ వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. అప్పటి నుంచి సునీత విలియమ్స్, బచ్ విల్మోర్ ఐఎస్ఎస్‌లోనే ఉంటున్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి నాసా-స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది.

ఇటీవల స్పేస్ నుంచి వ్యోమగాములు మీడియాతో మాట్లాడుతూ.. స్పేస్ ఎక్స్‌కు చెందిన క్రూ-10 అంతరిక్షనౌక తమను తీసుకెళ్లేందుకు వస్తోందని.. ఆ నౌకలోనే తాము తిరిగి భూమి మీదకు రానున్నట్లు వ్యోమగాములు తెలిపారు. కానీ మిషన్‌లో సాంకేతిలోపం తలెత్తడంతో భూమి మీదకు వచ్చేందుకు ఎదురుచూస్తున్న సునీతకు మళ్లీ నిరాశే మిగిలిందని చెప్పుకోవచ్చు.

## రైలు హైజాక్ ఆపరేషన్ సక్సెస్.. 346 మంది బందీలకు ఫ్రీడమ్..




పాకిస్తాన్ జఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు రెస్క్యూ ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది. 24 గంటలకుపైగా కొనసాగిన ఈ ఆపరేషన్‌లో పాక్ సైన్యం 346 మంది బందీలను విడిపించింది.పాకిస్తాన్‌లోని జఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్ ఘటనకు సంబంధించి పాకిస్తాన్ సైన్యం నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్ బుధవారం రాత్రి విజయవంతంగా ముగిసింది. ఈ ఆపరేషన్‌లో 346 మంది బందీలను సురక్షితంగా విడిపించారు. 24 గంటలకు పైగా కొనసాగిన ఈ ఆపరేషన్‌లో, రైలును హైజాక్ చేసిన 33 మంది బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఉగ్రవాదులు మరణించారు. బుధవారం రాత్రి ఉగ్రవాదులందరినీ హతమార్చడం ద్వారా, ప్రయాణీకులందరినీ సురక్షితంగా రక్షించి, సాయుధ దళాలు ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయని పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చెప్పారు.ఈ దాడిలో 21 మంది ప్రయాణికులు, నలుగురు పారామిలిటరీ సిబ్బంది మరణించారు. బలూచిస్తాన్‌లో తిరుగుబాటుదారులు జఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును స్వాధీనం చేసుకుని, ప్రయాణికులను బందీగా తీసుకున్నారు. ఈ రైలు క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని పెషావర్‌కు వెళ్తుండగా, తిరుగుబాటుదారులు బ్లాస్ట్ చేసిన క్రమంలో జరిగింది.ఇందుకే ఆపరేషన్ ఆలస్యం..ఈ దాడికి బాధ్యత వహించింది. రైలులో దాదాపు 440 మంది ప్రయాణికులు ఉన్నారని, మంగళవారం రాత్రి 168 మంది, బుధవారం 178 మందితో సహా మొత్తం 346 మందిని రక్షించినట్లు పాకిస్తాన్ భద్రతా వర్గాలు తెలిపాయి. అయితే ఉగ్రవాదుల సమక్షంలో మహిళలు, పిల్లలు ఉన్న క్రమంలో ఆపరేషన్ ఆలస్యమైందన్నారు. ఈ దాడి వెనుక ప్రధాన సూత్రధారి, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులతో చురుకుగా సంప్రదింపులు చేశారని కూడా వెల్లడించారు.దీనికి ముందు బుధవారం మధ్యాహ్నం పాకిస్తాన్ ప్రభుత్వానికి 24 గంటల అల్టిమేటం జారీ చేసింది. బందీలను మార్పిడి చేసుకోవాలని లేదా పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. ఇప్పటివరకు 100 మంది పాకిస్తాన్ సైనికులను చంపి 150 మందిని బందీలుగా ఉంచుకున్నామని తెలిపింది. పాకిస్తాన్ సైన్యం తమపై దాడులు కొనసాగిస్తే, మిగిలిన బందీలను కూడా చంపేస్తామని హెచ్చరించింది. పాకిస్తాన్, ఇరాన్, చైనా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, ఐక్యరాజ్యసమితి, యూరోపియన్ యూనియన్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి. ఈ ఘటన పాకిస్తాన్‌లో భద్రతా పరిస్థితులపై తీవ్ర చర్చలను ప్రేరేపించింది. పాకిస్తాన్ సైన్యం ఈ దాడిని తీవ్రంగా తీసుకుంటూ, భద్రతా చర్యలను మరింత కఠినంగా చేయాలని నిర్ణయించింది. వంటి ఉగ్రవాద సంస్థలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది.

## ఉక్రెయిన్ కాల్పుల విరమణ చర్చలపై ట్రంప్ కీలక ప్రకటన..



జెలెన్స్కీ 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం అంగీకరించిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరికొత్త అప్?డేట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే తమ ప్రతినిధులు చర్చల కోసం రష్యా వెళ్లినట్లు వెల్లడించారు. ఇంకా ఏం చెప్పారనే వివరాలను ఇక్కడ చూద్దాం. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చల కోసం తమ ప్రతినిధులు ఇప్పటికే రష్యా వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలో రష్యా కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరిస్తుందని బావిస్తున్నట్లు చెప్పారు. కానీ ఈ చర్చల బృందం గురించి మరింత సమాచారం అందించలేదు. ఐర్లాండ్ ప్రధానమంత్రితో జరిగిన భేటీ నేపథ్యంలో ఈ మేరకు వెల్లడించారు.మరో రెండు రోజుల్లోఇది ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ 30 రోజుల కాల్పుల విరమణకు అంగీకరించిన తర్వాత జరిగింది. రాబోయే రెండు రోజుల్లో మా ప్రతినిధులతో ఫోన్‌లో, వ్యక్తిగతంగా చర్చించిన తర్వాత మిగతా అంశాల గురించి తెలియజేస్తామని ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అన్నారు. జెలెన్స్కీ బుధవారం కాల్పుల విరమణ అంశాన్ని సానుకూల దశగా అభివర్ణించారు. ఈ క్రమంలో రష్యాను అంగీకరించేలా ఒప్పించడం అమెరికా బాధ్యత అని గుర్తు చేశారు.ఇప్పుడు రష్యా కూడా..ఇక మాస్కో, కైవ్ మధ్య గత మూడు సంవత్సరాలకు పైగా యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే దీనిని ముగించడం గురించి దృష్టి సారించి, అమెరికా, ఉక్రెయిన్‌కు చెందిన సీనియర్ అధికారులు మంగళవారం సౌదీ అరేబియాలోని జెడ్డాలో చర్చలు జరిపారు. ఈ చర్చలు 30 రోజుల కాల్పుల విరమణకు అంగీకరించే సూచనలు ఇచ్చాయి. ఆ తర్వాత ఉక్రెయిన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఇప్పుడు మనం రష్యాకు వెళ్లామని, అధ్యక్షుడు పుతిన్ కూడా దీనికి అంగీకరిస్తారని ఆశిస్తున్నట్లు ట్రంప్ జెడ్డా ప్రకటన తర్వాత వెల్లడించారు.అమెరికా తమ దేశం వాదనలను అర్థం చేసుకుని, రష్యాతో చర్చలు జరుపుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ బుధవారం అన్నారు. ఈ నిర్మాణాత్మక చర్చల నేపథ్యంలో అధ్యక్షుడు ట్రంప్‌కు జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలియజేశారు. రష్యాను కూడా ఇదే విధంగా ఒప్పించడం ప్రస్తుతం అమెరికాపై ఆధారపడి ఉందన్నారు. రష్యా అంగీకరిస్తే, కాల్పుల విరమణ ఒప్పందం వెంటనే అమల్లోకి వస్తుందని జెలెన్స్కీ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అమెరికాలో ఎంబసీ పేరుతో వచ్చే కాల్స్‌తో జాగ్రత్త!




ఎంబసీ పేరిట వచ్చే తప్పుడు ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అమెరికాలోని భారతీయులకు అక్కడి భారతీయ రాయబార కార్యాలయం అడ్వైజరీ విడుదల చేసింది. ఎంబసీ పేరిట వచ్చే తప్పుడు ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అమెరికాలోని భారతీయులకు అక్కడి భారతీయ రాయబార కార్యాలయం అడ్వైజరీ విడుదల చేసింది. పాస్‌పోర్టు, వీసా ఫామ్, ఇమిగ్రేషన్ పత్రాల్లో లోపాలు ఉన్నాయని, వాటిని సరిదిద్దడం కోసం పెనాల్టీ లేక ఫీజులు చెల్లించాలంటూ డబ్బు గుంజే పనులు మోసగాళ్లు చేస్తుంటారని తెలిపింది.అక్రమ వలసదారులను అమెరికా ప్రభుత్వం తన దేశం నుంచి గెంటివేస్తున్న (డిపోర్టేషన్) విషయం తెలిసిందే. దీనిని అవకాశంగా తీసుకుని మోసగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు, ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా విద్యాశాఖలో ఇప్పుడు పనిచేస్తున్నవారిలో కనీసం సగం మంది(2,183)ని తొలగించనున్నట్లు అమెరికా విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మోహన్ వెల్లడించారు.

# ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు

-పలు జిల్లాలో నీలం అభిమానుల సేవాకార్యక్రమాలు,-నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన నేత నీలం మధు
-నిండు నూరేళ్లు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి
-భగవంతుడిని ప్రార్థించిన ఎన్ఎంఆర్ అభిమానులు







**పటాన్ చెరు, ప్రజాజ్వాల:**
నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీలం మధు ముదిరాజ్ భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తూ కాంగ్రెస్ నేత, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఎన్ఎంఆర్ అభిమానులు. పటాన్ చెరు నియోజకవర్గంతో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో నీలం అభిమానులు పుట్టినరోజు కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకోవడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు జరిపించారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీలం మధు స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.అనంతరం జిన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



పండ్లు పంపిణీ చేశారు. పటాన్ చెరు పట్టణంలో ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు మన్నె ప్రశాంత్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్, పెన్నులు అందించారు. గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం దాచర్లపల్లి, సిరిసిల్ల జిల్లా మాడేపల్లిలో ఎన్ ఎం ఆర్ అభిమానుల ఆయా అనాధాశ్రమలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఎంఆర్ అభిమానులు రక్తదానం చేయడంతో పాటు ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పనులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు, నీలం అభిమానులు పాల్గొన్నారు.

# ముంబై సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న నీలం మధు




**పటాన్ చెరు, ప్రజాజ్వాల:**
తన జన్మదినాన్ని పురస్కరించుకొని ముంబైలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్ధి వినాయకుడిని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆలయాలలో ముంబైలోని సిద్ధి వినాయక ఆలయం ఒకటని తమ కోరికలు తీర్చుకునేందుకు దేశవ్యాప్తంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులవుతారని తెలిపారు. సాధారణంగా ప్రతి గణేష్ దేవాలయాల్లో వినాయకుడికి తొండం ఎడమవైపు ఉంటుందని కానీ ఈ దేవాలయంలో మాత్రం తొండం కుడి వైపు ఉండడంతో పాటు తొండంలో మూడో కన్ను ఉంటుందన్నారు. ఇంతటి ప్రత్యేకతలు ఉన్న సిద్ధి వినాయకుడిని దర్శించుకుంటే శుభాలు కలుగుతాయన్నారు. సిద్ధి వినాయకుడిని దర్శించుకోవడం ఆయన కృపకు పాత్రుడిని కావడం చాలా సంవత్సరాలుగా తనకు అలవాటని అందులో భాగంగా తన జన్మదినం సందర్భంగా వినాయకుడిని దర్శించుకున్నా అని అన్నారు. ఆ సిద్ధి వినాయకుడు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# నైపుణ్యత గల రంగాలలో యువత ముందుకెళ్లాలి

-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
-చిరాగ్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని యువతి,యువకులు నైపుణ్యత గల రంగాలలో ముందుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మున్సిపల్ గ్రౌండ్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు చిరాగ్ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. అనంతరం మహమ్మద్ అజార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ.. మన దేశం సర్వ కులాల సమ్మేళనం అని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర,సోదరీమణులు ఉపవాసాలు ఉండి అల్లా అనుగ్రహాన్ని పొందుతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా, సయ్యద్ జాంగిర్ హుస్సేన్,ఎండి మాక్బుల్, ఎండి యూసుఫ్, ఎండి మన్నాన్,ఎండి అజార్,ఎండి మజార్ హుస్సేన్,ఎండి యూనూస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ సంగం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**సంగారెడ్డి, ప్రజాజ్వాల:**
హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంప్రదాయంతో ఆటపాటలతో నృత్యాలతో పాటలు పాడుతూ ఒకరిపై ఒకరు రంగులు పూసుకున్నారు, ఎంఎన్ఆర్ వద్ద అన్ని తండాల గిరిజన నాయక్, కార్ భారీ, పూజారుల ఆధ్వర్యంలో హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, పూల్ సింగ్ నాయక్, శంకర్ నాయక్ హనుమంతు నాయక్, ప్రకాష్, ఇట్య నాయక్, హరి, కిషన్,శంకర్, మొత్య, శ్రీకాంత్,డాక్టర్ హరి నాయక్, రాజు, కిషన్, విగేష్, ప్రకాష్, అశోక్, అకేష్, కిరణ్, పాల్గొన్నారు.

# నిద్రావస్థలో శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ యంత్రాంగం

- సర్కిల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు
-చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న అధికారులు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు
- డెమొలిషన్ స్క్వాడ్, ఎస్టీఎఫ్ తో నో యూజ్,-అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి
-క్రిమినల్ కేసులు నమోదు చేయాలి, - అధికారులను కోరుతున్న స్థానికులు




**శేరిలింగంపల్లి, ప్రజాజ్వాల:**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శేరిలింగంపల్లి సర్కిల్ 20 లో అంతులేని అక్రమ నిర్మాణాలు దర్జాగా కొనసాగుతున్నాయి. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ భవన, కమర్షియల్ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు చాలావరకు నోటీసులతో కాలాయాపన చేస్తూ చేతులు దులిపేస్తున్నారు. దీంతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రోజురోజుకు పుట్టగొడుగుల్లా బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి. ఇక్కడ గల్లీ కో అనుమతుల్లేని అక్రమ నిర్మాణం వెలుస్తున్నా.. తమకేమీ తెలియదన్నట్టు వ్యవహిస్తున్నారు కొందరు అవినీతి అధికారులు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన అధికారులే చేతివాటానికి అలవాటుపడి అటు వైపు కనీసం తొంగి చూడటం లేదనే ఆరోపణలు బలంగా వెలువడుతున్నాయి. అధికారుల పరోక్ష సహకారంతో రెచ్చిపోతున్న భవన, కమర్షియల్ షెడ్ల నిర్మాణదారులు అడ్డూ అదుపూ లేకుండా తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. హైదరాబాద్ నగర పరిధిలో భూములకు ఎక్కడ లేని విధంగా డిమాండ్ ఉండటంతో ఒక్క ఇంచు జాగా కూడా వదలకుండా అక్రమార్కులు నిర్మాణాలు చేపడుతూ లక్షల్లో అద్దె వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. సదరు అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా తమకేమీ తెలియదన్నట్టు ఇక్కడి టౌన్ ప్లానింగ్, నోడల్ అధికారులు మొద్దు నిద్రలో మునిగిపోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకు ప్రత్యక్ష సాక్ష్యమే 'బేకర్స్ హార్వెస్ట్ కేఫ్' యాజమాన్యం నిర్మిస్తున్న 'ఆంధ్ర కాంటీన్' షెడ్డు నిర్మాణం అని చెప్పవచ్చు. వివరాల్లోనికి వెళ్తే..జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ %-% 20 గచ్చిబౌలి డెలాయిట్ కంపెనీ ఎదురుగా గల సర్వే నంబర్ 30 పార్ట్ లోని మీనాక్షి బాంబూస్ కమర్షియల్ బ్లాక్ ముందున్న 'బేకర్స్ హార్వెస్ట్ కేఫ్' యాజమాని అనుమతులకు విరుద్ధంగా ఆంధ్ర కాంటీన్ పేరుతో గత నెల 25నుండి షెడ్డు నిర్మాణం కొనసాగిస్తూ స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులకు సవాలుగా మారాడు. విషయం తెలిసినా శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ చర్యలు తీసుకోవాల్సింది పోయి ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై సూర్య చంద్ర ఎంటర్ప్రైసెస్ మేనేజింగ్ డైరెక్టర్ కే చంద్ర షేకర్ విషయాన్ని సవాలు చేస్తూ 'జీహెచ్ఎంసీ నుండి ప్లాన్ ప్రకారం తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం కొనసాగుతున్నట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేస్తూ ఫిబ్రవరి 5న రంగారెడ్డి జిల్లా సివిల్ జడ్జ్, కూకట్పల్లి వారి నుండి డాకెట్ ఆర్డర్ పొందారు. అయినా కూడా శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తరపు నుండి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదే విషయంపై ఫిబ్రవరి 25న





నిర్మాణదారుడు తీసుకున్న ప్లాన్ కు విరుద్ధంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకుని, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని సూర్య చంద్ర ఎంటర్ప్రైసెస్ తరపు న్యాయవాది కె శివ గణేష్ శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు సదరు అక్రమ షెడ్డు నిర్మాణంపై ఎలాంటి చర్యలు లేవు. శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అనే వాదనకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఇక్కడ టౌన్ ప్లానింగ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ నిద్ర మత్తులో ఉన్నారని చెప్పటానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. స్థానికంగా గల్లీకో అనుమతుల్లేని అక్రమ భవన నిర్మాణం, కమర్షియల్ షెడ్లు వెలుస్తున్నా సంబంధిత అధికారులు అంధకారంలో కూరుకుపోయి ఉన్నారంటే.. ఎంతలా అవినీతి అధికారులను లంచం అనే పెను భూతం వెంటాడుతుందో అనేది స్పష్టం అవతుంది. ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణం చేపడుతున్న, ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే ప్రయత్నం ఎంతటి కుబేరుడు చేసినా ఉపేక్షించకుండా తక్షణమే చర్యలు తీసుకుని కూల్చివేతలు చేసి, సదరు నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# అసామాన్య కవి, తెలంగాణ ఆదికవి, విశ్వ కవి సోమనాథుడు

- -ఆనాడే ప్రజల భాషకు కావ్య గౌరవం కల్పించిన సవ్యసాచి
- -సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని భావి తరాలకు అందించాలి
- -ఇదీ స్థానికుల మనోభావం... అతిథుల ఆశాభావం
- -పాలకుర్తిలో ఘనంగా సోమనాథుడి 786వ దీపారాధన
- -కవులు, కళాకారులు, రచయితలకు పాలకుర్తి పుట్టినిల్లు
- -హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి







**పాలకుర్తి, ప్రజాజ్వాల:**

పాలకుర్తి కవులకు, కళాకారులకు, రచయితలకు పుట్టినిల్లు పాలకుర్తి ప్రాంతమని, తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుడు జన్మించిన నేలలో మనం పుట్టడం మన అదృష్టం అని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజు ఆది కవి పాల్కురికి సోమనాథుడి లింగైక్య దినం సందర్భంగా సోమనాథుడి 786 వ దీపారాధన కార్యక్రమం, పాలకుర్తి సోమనాథ స్మృతి వనంలో సోమనాథ కళాపీఠం, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ పూజారుల మంత్రోచ్చారణల మధ్య సోమనాథుడి విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నిర్వహించారు. అనంతరం పీఠం అధ్యక్షులు డా. రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇంత చారిత్రాత్మక నేలను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి అందరితో కలిసి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న సోమనాథ కళా పీఠం కార్యవర్గాన్ని అభినందించారు. ప్రధాన వక్త శ్రీలేఖ సాహితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టి శ్రీరంగ స్వామి మాట్లాడుతూ... సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సోమనాథుడి రచనలను ప్రచురించి ప్రచారం చేయడమే కాక, ఆయన ఆయన కవిత్వ విశిష్టతలపై మరిన్ని రచనలు గావించి వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యతను పీఠం కవులు రచయితలు తీసుకోవాలన్నారు. ప్రముఖ సాహితీవేత్త మారేడుకొండ బ్రహ్మా చారి (నిధి) మాట్లాడుతూ... ఆనాడే సమాజాన్ని విశ్లేషించి సమ సమాజ స్థాపన కోసం తన శక్తి యుక్తులను రచన వ్యాసంగాన్ని విశిష్టంగా విశేషంగా ధారపోసిన పాలకుర్తి సోమ నాథుడు పుట్టిన ఈ నేల, ఈ ప్రాంతం ఎన్నో పుణ్యాలు చేసుకున్నదన్నారు. నిబద్ధత నిమగ్నత కలిగిన ఆదర్శవంతుడు సోమనాథుడని అన్నారు. డాక్టర్ బేతి రమేష్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో సోమనాథుడి చిత్ర పటాలు వేసి విద్యార్థులకు సోమనాథుడి సాహిత్యాన్ని తెలియజేయాలని అన్నారు. డాక్టర్ రాపోలు సత్యనారాయణ మాట్లాడుతూ.. కన్నడ నేలపై ప్రభవించి సమ సమాజం, సామ్యవాదం సాధనకు వీర శైవంను ఒక పరికరంగా స్వీకరించి ప్రజలను మేలు కొలిపిన మహనీయుడు బసవేశ్వరుడు. బసవేశ్వరుని భక్తి తత్వాన్ని తెలుగు దేశాన తెలియ చెప్పిన వాడు మల్లికార్జున పండితారాధ్యుడు. ఈ ఇరువురి దివ్య చరితలను వారి బలగమైన శివ శరణుల కథలను తనివి తీరా వ్రాసి, తన ఇలు వేలుపు పాలకురికి సోమేశునిపై సోమనాథ స్తవం వ్రాసి, ద్విపదకు పద్య పదవిని ఇచ్చి, లక్షణ యుక్తంగా తొలి శతకాన్ని కూర్చిన శతక కారుడు. గద్యలతో, రగడలతో ఊర్రూత లూగించిండు. అలతి ద్విపదలు, అలుకటి మాటలే కాదు, అరుదైన ఛందస్సులు, అబ్బుర పరిచే అక్షర విన్యాసాలు చూపించిండు.

తన కాలపు సమాజాన్ని, సంస్కృతిని, కళలను, ప్రకృతిని, విజ్ఞానాన్ని, ఆనాటి సమస్తాన్ని తన కవిత్వంలో ఆవిష్కరించిండు. అంతటి మహత్తరమైన కవి మరొకరు లేరు. సోమనాథుడు తెలంగాణలో పుట్టినా, ప్రాంతానికి పరిమితం చేయలేని విశ్వ కవి అని అభిభాషించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడు పేరు పెట్టాలి. గతంలో దీనిమీద సోమనాథ కళాపీఠం తీవ్ర కృషి చేసింది. ఏకోన్ముఖంగా ప్రముఖ కవులందరూ ఇదే విషయాన్ని సమర్థిస్తూ వ్యాసాలు రాశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, ఇమ్మడి దామోదర్, డివిఆ ర్ శర్మ, దేవగిరి రామన్న, దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్, గూడూరు లెనిన్, పులి గణేష్, సుదర్శన్ కూరపాటి, రాపాక సత్యనారాయణ, చీదర జగదీష్, మార్గం సాయి సందీప్ తేజ, సమ్మయ్య, ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ వెంకటయ్య, నిరంజన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు. సోమనాథుడు అందరి వంటి కవి కాదు. అన్నింటా ఆరితేరిన అసామాన్యుడు. తెలంగాణ ఆదికవి. తెలుగు భాషలో తొలి స్వతంత్ర కవి. ఆయనకు ముందు అందరూ అనువాద కవులే. సోమనాథుడు అష్ట భాషా కోవిదుడు. ప్రతిభా శాలి, ప్రయోగ శీలి. ప్రగల్బ ప్రదర్శన లేని వాడు. జాను తెలుగులో వ్రాసి ప్రజల భాషకు కావ్య గౌరవం కల్పించాడు. భాష, భావం, వస్తువు, ఇతివృత్తం, పాత్రలు, ఛందస్సు, ప్రక్రియ, ప్రస్తుతి అన్ని అంశాల్లోనూ కవిత్వాన్ని, సమాజాన్ని సవ్య, నవ్య మార్గంలో నడిచి విప్లవం తెచ్చిన విశ్వకవి. ఆయన కవిత్వ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని పాలకుర్తి ప్రాంతం నుండి అనేకమంది కవులు, రచయితలు, కళాకారులు ఉద్భవించారు. అయితే ఇప్పుడు సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత ప్రపంచానికి విస్తృతంగా అందించాల్సిన అవసరం ఉంది. అని పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# అనుమానాస్పదంగా ఫుడ్ డెలివరీ బాయ్.. డౌట్ వచ్చి.. సీసీటీవీ ఫుటేజ్ చెక్ చేయగా



ర్యాపిడో ఫుడ్ డెలివరీ బాయ్.. ఓ వీధిలో ఆర్డర్లు లేకపోయినా.. అటువైపే తిరుగుతూ ఉన్నాడు. అనుమానమొచ్చి చూడగా.. అతడు ఆ తర్వాత చేసిన పనికి అందరూ షాక్ అయ్యాడు. ఇంతకీ ఆ స్టోరీ ఏంటంటే.? ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఇప్పుడు తెలుసుకుందామా.. హైదరాబాద్‌లో ఇటీవల కాలంలో బెట్టింగ్ మోజులో పడి చాలామంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చూశాను. అయితే మరి కొంతమంది మాత్రం బెట్టింగ్ ద్వారా కోల్పోయిన డబ్బులను తిరిగి సంపాదించాలనే ధ్యేయంతో అడ్డదారులు తొక్కుతున్నట్లు పోలీసుల విచారణలో బయటపడుతుంది. ముఖ్యంగా 20 నుంచి 40 సంవత్సరాల వయసు గల యువకులు ఎక్కువ సంఖ్యలో బెట్టింగ్ మాయలో పడి లక్షలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా కూకట్‌పల్లిలో జరిగిన ఓ ఘటన చూస్తే బెట్టింగ్ ప్రభావం ఏ రీతిలో ఉందో అర్థమవుతుంది. కూకట్‌పల్లిలో రెండు రోజుల క్రితం ఒక చైన్ స్నాచింగ్ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళను గమనించిన యువకుడు ఆమె ముగ్గు వేసి ఇంటి లోపలికి వెళ్ళగానే ఆమె వెనకాలే ఫాలో అయ్యి మంచినీళ్లు ఉన్నాయని అడిగాడు. ఆమె మంచినీళ్లు తెచ్చే క్రమంలోనే ఆమె మెడలో ఉన్న గొలుసు తీసుకుని పరారయ్యాడు. పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని పోలీసులు గుర్తించారు. నిందితుడిని గోదావరి జిల్లాకు చెందిన సాయి తేజ్‌గా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో ర్యాపిడో బైక్ నడుపుతూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. కొద్ది నెలల క్రితమే తనకు బెట్టింగ్ అలవాటైందని ర్యాపిడో ద్వారా వచ్చిన డబ్బులు మొత్తం బెట్టింగ్‌కే పెడుతున్నట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. దీంతో తనకి భారీ నష్టాలు రావడంతో ఎలాగైనా సరే కోల్పోయిన డబ్బును తిరిగి సంపాదించాలని అనుకున్నాడు. దీంతో ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్‌గా చేసి వారి మెడలోని గొలుసులను అపహరించి వాటిని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకుంటున్నాడు. ఇదే క్రమంలో రెండు రోజుల క్రితం కూకట్‌పల్లిలో ఉన్న ఒక మహిళ మెడలో నుండి కూడా ఇదే రీతిలో గొలుసు లాకెళ్లాడు. పోలీసులు నిందితుడు సాయి తేజను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# చేపల కోసం వల వేస్తే.. చిక్కింది చూసి పరేషాన్! దెబ్బకు ఊరంతా పరుగో పరుగు..



చేపట వేలకు వెళ్లిన ఓ మత్స్యకారుడు రోజు మాదిరిగానే చెరువు వద్దకు వెళ్లాడు. చెరువులో వల వేసిన కాసేపటికి చేపల వల బరువెక్కింది. చేపలు దండిగా పడి ఉంటాయని గంపెడు ఆశతో వలలాగాడు. తీరా వల లోపల చిక్కినదాన్ని చూసి భయభ్రాంతులకు గురయ్యాడు. ఇంతకీ ఆ వల లోపల ఏం చిక్కిందంటే..: పండగ పూట ఓ మత్స్యకారుడికి ఊహించని షాక్ తగిలింది. చేపలు పడదామని రోజుమాదిరిగానే చెరువు వద్దకు వెళ్లిన జాలర్లు కొందరు చెరువులో వల వేశారు. కాసేపటికి ఓ జాలరి చేపల వల బరువెక్కింది. చేపలు దండిగా పడి ఉంటాయని గంపెడు ఆశతో వలలాగాడు. తీరా వల లోపల చిక్కినదాన్ని చూసి భయభ్రాంతులకు గురయ్యాడు. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో ఓ జాలరి శుక్రవారం (మార్చి 14) చేపటు పట్టేందుకు వెళ్లగా ఈ సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో కొందరు జాలర్లు హెూలీ పండుగ సందర్భంగా గ్రామంలోని ఊర చెరువులో చేపల వేటకు వెళ్లారు. చేపల కోసం అందరూ వలలు వేశారు. ఈ క్రమంలో ఓ జాలరి వల బరువెక్కడంతో అతడు ఆశగా దానిని బయటకు లాగాడు. అయితే వల లోపల చేపలకు భారీ కొండచిలువ చిక్కింది. వలలో కొండ చిలువ చూసిని మత్స్యకారులు భయంతో అల్లంత దూరం పరుగులంకించుకున్నారు. ఈ విషయం క్షణాల వ్యవధిలో ఊరంతా పాకడంతో గ్రామస్థులు కొండచిలువను చూసేందుకు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకున్నారు. కాగా ఇలాంటి సంఘటనలు తరచూ పలుమార్లు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అప్పుడప్పుడూ జాలర్లకు భారీ ఆదాయాన్ని చేకూర్చే అరుదైన చేపలు మాత్రమేకాకుండా ఒక్కోసారి ఇలా పాములు, భారీ సైజులో ఉండే తాబేళ్లు, కప్పలు వంటివి కూడా వలలకు చిక్కుకుంటూ ఉంటాయి. ఆ మధ్య ఓ వ్యక్తి వల వేస్తే ఏకంగా మొసలి రావడం మరింత విడ్డూరం. వీటిని తిరిగి నీళ్లలో వదిలేయడమో, అటవీ అధికారులకు సమాచారం అందిస్తే వారు వాటిని సురక్షి ప్రాంతాలకు తీసుకెళ్లి వదిలేయడమో చేస్తుంటారు



తిరుమల యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు పాల్గొన్న తిరుమల యూత్ సభ్యులు
అందోల్, ప్రజాజ్వాల:

# స్కూల్ విద్యార్థులకు అలర్ట్.. ఏప్రిల్ 9 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం



**హైదరాబాద్ - ప్రజాజ్వాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు (ఎస్ఏ 2) షెడ్యూల్ విడుదలైంది. సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2 పరీక్షలు ఏప్రిల్ 9 నుంచి ప్రారంభం కానున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఏప్రిల్ 9 నుంచి 17వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ పూర్తిస్థాయి షెడ్యూల్‌ను వెల్లడించింది. ఇక ఈ పరీక్షలు పూర్తైన తర్వాత జవాబుపత్రాలను కూడా మూల్యాంకనం చేసి ఫలితాలను మార్చి 23న వెల్లడించాలని విద్యాశాఖ ఆయా పాఠశాలలకు సూచించింది. అనంతరం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి, విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు అందజేయాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా రేపట్నుంచి స్కూళ్లకు ఒంటి పూట బడులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏప్రిల్ 24 వరకు రోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే స్కూళ్లు పని చేయనున్నాయి. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించి ఇళ్లకు పంపించేస్తారు. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన స్కూళ్లలో మాత్రం బడులు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం5 గంటల వరకు పనిచేస్తాయి.

**ఏప్రిల్ 20 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు**

ఇక తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్).. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పది, ఇంటర్మీడియట్ పరీక్షలను ఏప్రిల్ 20 నుంచి 26వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మేరకు టాస్ సంచాలకుడు పీవీ శ్రీహరి ఓ ప్రకటనలో తెలిపారు. రాత పరీక్షల అనంతరం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26 నుంచి మే 3వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

# కుల్ఫీ ఐస్‌క్రీమ్‌లు, బర్ఫీ స్వీట్లు.. ఇవి తింటే పక్కాగా పోతారు.. పోలీసులు చూడగా



**హైదరాబాద్ - ప్రజాజ్వాల ప్రతినిధి**

భాగ్యనగరంలో ఓ పక్కన అందరూ హెూలీ జరుపుకుంటుంటే.. మరో పక్క ధూల్‌పేట్‌లో చిత్రవిచిత్రమైన వ్యవహారాలు జరుగుతున్నాయి. ఆ వివరాలు ఏంటో.? ఇప్పుడు.? ఓసారి ఈ స్టోరీలో తెలుసుకుందామా..? లేట్ ఎందుకు ఒకసారి లుక్కేయండి. పోలీసులు వెళ్లి చూడటంతో.. అంతా షాక్ అయ్యారు. హైదరాబాద్‌లో అందరూ హెూలీ సంబరాల్లో మునిగి తేలుతుంటే ధూల్‌పేట్ మాత్రం గంజాయి మత్తులో మునిగి తేలుతోంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందకు పైగా కుల్ఫీ ఐస్‌క్రీమ్‌లలో గంజాయిను కలిపి విక్రయిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆపరేషన్ ధూల్‌పేట్ పేరుతో గంజాయిని మొత్తం నిరోధించేందుకు ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ తరుణంలోనే ధూల్‌పేట్‌లో గంజాయి విక్రయాలు చాలావరకు తగ్గాయి. ధూల్‌పేట్‌లో నిరంతరం పోలీసుల నిఘా ఉంటుండటంతో శివారు ప్రాంతాలకు వెళ్లి గంజాయి విక్రయాలు చేపడుతున్నారు.

అయితే మార్చి 14న(గురువారం) హెూలీ సందర్భంగా పోలీసు నిఘా తక్కువగా ఉంటారని భావించిన ధూల్‌పేట్ వాసులు కొంతమంది మళ్లీ గంజాయి విక్రయాలు ప్రారంభించారు. ఎలాంటి అనుమానం రాకుండా కుల్ఫీ ఐస్ క్రీమ్‌లలో.. అలాగే బర్ఫీ స్వీట్లలో గంజాయిని కలిపి విక్రయాలు చేపడుతున్నారు. ఐస్ క్రీమ్‌లు, స్వీట్ల మధ్యలో గంజాయిని అమ్ముతున్నారు అని సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసులు ధూల్‌పేట్‌కి చేరుకున్నారు. సత్యనారాయణ అనే వ్యక్తిని పోలీసులు పక్కా సమాచారంతో తనిఖీ చేశారు. గతంలోనూ ఇదే తరహాలో ఐస్‌క్రీమ్‌లు విక్రయించేవాడని పోలీసులు దర్యాప్తులో బయటపడింది. దీంతో క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు.. సత్యనారాయణ సింగ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతడు వద్ద నుంచి 100 కుల్ఫీ ఐస్ క్రీమ్‌లతో పాటు 72 బర్ఫీ స్వీట్లను స్వాధీనం చేసుకున్నారు.

## ఇట్స్ అఫీషియల్.. ఢిల్లీ కొత్త కెప్టెన్‌గా టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్.. ఈసారైనా కప్ వచ్చేనా?

క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఐపీఎల్- 2025 మార్చి 22న ప్రారంభమవుతుంది. అంటే టోర్నమెంట్ ప్రారంభానికి మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. దీనికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంఛైజీ తమ కొత్త కెప్టెన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఇంతకు ముందు రిషబ్ పంత్ కెప్టెన్‌గా ఉండగా వేలంలో అతను లక్నో సూపర్ జెయింట్స్ కు వెళ్లిపోయాడు. 2025 కి ఢిల్లీ క్యాపిటల్స్ తమ కొత్త కెప్టెన్‌ని ప్రకటించింది. అందరూ ఊహించినట్లుగానే అక్షర్ పటేల్ కు జట్టు నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. ఇటీవలే ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడీ ఆల్ రౌండర్. దీంతో ఢిల్లీ ఫ్రాంఛైజీ అక్షర్ కే సారథ్య బాధ్యతలను కట్టబెట్టింది. ఇక కెప్టెన ఎంపికతో ఢిల్లీ అభిమానుల నిరీక్షణ కూడా ముగిసింది. ఎందుకంటే ఇప్పటవరకు కెప్టెన్‌ను ప్రకటించని ఏకైక జట్టు ఇదే. ఐపీఎల్ ఆడుతున్న 10 జట్లలో 9 జట్లు ఇప్పటికే తమ కెప్టెన్ల పేర్లను ప్రకటించాయి. కాగా గత ఏడు సీజన్లుగా



ఢిల్లీ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడీ స్టార్ ఆల్ రౌండర్. ఇప్పటివరకు అక్షర్ పటేల్ 150 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. దాదాపు 131 స్ట్రైక్ రేట్‌తో 1653 పరుగులు చేశాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు పడగొట్టాడు. అయితే, అతనికి కెప్టెన్సీ అనుభవం లేదు. కానీ, తన ఆల్ రౌండ్ ఆటతో ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెన్నెముకగా నిలుస్తూ వస్తున్నాడు అక్షర్.కాగా అక్షర్ పటేల్ కంటే ముందు ఈ సీజన్‌లో జట్టులోకి వచ్చిన కెఎల్ రాహుల్, కెప్టెన్సీ రేసులో ముందంజలో నిలిచాడు. రాహుల్ కు టీం ఇండియాతో పాటు, ఐపీఎల్ లో పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు కెప్టెన్ గా వ్యవహరించిన అనుభవం ఉంది. అందుకే ఢిల్లీ క్యాపిటల్స్ సారథ్య బాధ్యతలను రాహుల్ కు అప్పగిస్తారని ప్రచారం జరిగింది. అయితే కెప్టెన్సీని రాహుల్ నిరాకరించాడని తెలిసింది. దీంతో అక్షర్ కు మార్గం సుగమం అయింది.




## ధోని చేసిన పనికి నేను బలయ్యాను! సంచలన విషయాన్ని బయటపెట్టిన వెంకటేశ్ అయ్యర్

వెంకటేశ్ అయ్యర్, కోల్‌కతా నైట్ రైడర్స్ వైస్ కెప్టెన్, ఐపీఎల్ 2023లో ధోని తనను అవుట్ చేసిన విధానాన్ని వివరించాడు. ధోని కచ్చితమైన ఫీల్డింగ్ వ్యూహం అయ్యర్‌ను ఆశ్చర్యపరిచింది. అయ్యర్ షాట్ ఆడే విధానాన్ని ముందే ఊహించి ధోని ఫీల్డర్లను ఉంచాడు. ఈ సంఘటన తర్వాత ధోనితో జరిగిన సంభాషణ అయ్యర్‌ను షాక్‌కు గురిచేసింది. అయ్యర్ కెకెఆర్‌కు కీలకమైన ఆటగాడు అని తెలుసుకున్నాం. కోల్‌కతా నైట్ రైడర్స్ వైస్ కెప్టెన్ వెంకటేశ్ అయ్యర్.. టీమిండియా దిగ్గజ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని గురించి ఆసక్తికర విషయాన్ని బయటపెట్టాడు. ధోని ఎంత గొప్ప కెప్టెనో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తాజాగా వెంకటేశ్ అయ్యర్ ధోని కెప్టెన్సీ గురించి, అతని మాస్టర్ మైండ్ గురించి ఓ సంచలన విషయాన్ని వెల్లడించాడు. ఐపీఎల్ 2023 సమయంలో జరిగిన ఒక మ్యాచ్‌లో ధోని తనను అవుట్ చేయడానికి రచించిన వ్యూహాన్నివెంకటేష్ వెల్లడించాడు. "ధోని డీప్ స్క్వేర్ లెగ్ నుండి ఒక ఫీల్డర్‌ను తీసేసి, షార్ట్ థర్డ్ సాధారణంగా ఉండే ప్రదేశానికి కొంచెం దూరంగా షార్ట్ థర్డ్‌లో ఫీల్డర్‌ను పెట్టాడు.ఆ తర్వాతి బంతిని నేను నేరుగా షార్ట్ థర్డ్ చేతుల్లోకి కొట్టాను" అని వెంకటేష్ పేర్కొన్నాడు. ఆ రోజు నాలుగు బంతుల్లో తొమ్మిది పరుగులు చేసిన తర్వాత వెంకటేష్ దీపక్ చాహర్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత వెంకటేశ్ అయ్యర్ ధోనితో కూడా ఈ విషయం గురించి మాట్లాడినట్లు వెల్లడించాడు. దానికి ధోని చెప్పిన సమాధానం తనను షాక్‌కు గురి చేసిందని తెలిపార. "నేను షాట్ ఆడితే.. నా బ్యాట్ నుంచి బాల్ ఏ యాంగిల్‌లో వెళ్తుందో కూడా ధోని గమనించాడు. ఒక వేళ నేను ఫలానా షాట్ కొడితే, అది షార్ట్ థర్డ్ మ్యాన్ మ్యాఆ దిశగా వెళ్తుందని ధోనికి ముందే తెలుసు. కాబట్టి అతను అక్కడ ఒక ఫీల్డర్ ని పెట్టాడు. అది నెక్స్ట్ లెవెల్ కెప్టెన్సీ.ధోని ఊహించినట్టే నేను అదే షాట్ ఆడి, షార్ట్ థర్డ్ మ్యాన్ చేతుల్లోకి బంతి కొట్టి అవుట్ అయ్యాను." అని అయ్యర్ తెలిపాడు. కాగా అయ్యర్ కేకేఆర్ టీమ్‌లో కీలక ప్లేయర్‌గా మారిన



విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సీజన్ కోసం అయ్యర్‌కు కేకేఆర్ రూ.23.75 కోట్లు చెల్లించనుంది. ఇది చాలా భారీ ధర. అయినా కూడా అయ్యర్‌ను తమ ఫ్యూచర్ కెప్టెన్‌గా కేకేఆర్ భావిస్తున్న క్రమంలో అయ్యర్‌కు అంత ధర పెట్టినట్లు తెలుస్తోంది. ఐపీఎల్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌లోనూ అయ్యర్ అద్భుతంగా రాణిస్తుండటంతో కేకేఆర్ మేనేజ్‌మెంట్ అతనిపై నమ్మకం ఉంచింది.

## 2007-20 వరల్డ్ కప్ మోడ్‌లోకి యూవీ! వింటేజ్ షాట్లతో ఆస్ట్రేలియా బౌలర్ల బెండు తీసాడుగా!

యువరాజ్ సింగ్ మరోసారి 2007 మోడ్‌లోకి వెళ్లి ఆసీస్ బౌలర్లను చిత్తు చేశాడు. 2025 సెమీ-ఫైనల్‌లో, అతని శతకోత్సాహం స్టేడియాన్ని హోరెత్తించింది. జేవియర్ డోహెర్టీ బౌలింగ్‌పై సిక్సర్లు బాది, 26 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. అభిమానులు 2007 ప్రపంచకప్ సెమీ-ఫైనల్‌ను గుర్తుచేసుకుంటూ యువరాజ్ మళ్లీ తన మ్యాజిక్ చూపాడని సంబరపడుతున్నారు! క్రికెట్‌లో కొన్ని దృశ్యాలు ఎప్పటికీ మారవు, వాటిలో యువరాజ్ సింగ్ ఆస్ట్రేలియన్ బౌలర్లను చిత్తు చేయడం ఒకటి. 2007 %ఌ%20 ప్రపంచకప్‌లో సెమీ-ఫైనల్‌లో ఆసీస్‌పై విరుచుకుపడ్డ యువీ, 2025 ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ సెమీ-ఫైనల్‌లో అదే ఘనతను మరోసారి ప్రదర్శించాడు. గడియారాన్ని వెనక్కి తిప్పుతూ, తనదైన వింటేజ్ సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. 2007లో దూకుడైన ఇన్నింగ్స్‌తో ఆసీస్ బౌలింగ్‌ను తునాతునకలు చేసిన యువరాజ్, ఈసారి కూడా రాయ్‌పూర్‌లో అదే రీతిలో విరుచుకుపడ్డాడు. అప్పట్లో 30 బంతుల్లో 70 పరుగులు చేసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పిన యువరాజ్, ఇప్పుడు అదే పర్ఫార్మెన్స్‌ను మరలా ప్రదర్శించాడు. అభిమానులు '2007 మేజిక్ మళ్లీ' అంటూ గట్టిగా గోలలు చేయడం విశేషం.యువరాజ్ తన ఆటను సాధారణంగా నెమ్మదిగా ఆరంభించడు, ఈ మ్యాచ్‌లో కూడా అదే జరిగింది. పవన్ నేగి అవుట్ అయిన వెంటనే క్రీజులోకి వచ్చిన యువరాజ్, సమయాన్ని వృథా చేయకుండా వెంటనే దాడికి దిగాడు. ఏడో ఓవర్ ఐదో బంతికి



ఎడమచేతి వాటం స్పిన్నర్ జేవియర్ డోహెర్టీ బంతిని వేయగా, యువరాజ్ ఒక క్షణం కూడా ఆలోచించకుండా తన హై బ్యాక్‌లిఫ్ట్‌తో బంతిని లాంగ్-ఆన్ మీదుగా స్టాండ్స్‌లోకి పంపాడు. ఆ ఒక్క షాట్‌తో స్టేడియం హోరెత్తిపోయింది, అభిమానులు 2007 నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.భారత మాస్టర్స్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. 13 ఓవర్లు ముగిసే సరికి 132/3తో మెరుగైన స్థితిలో ఉంది. యువరాజ్ అప్పటికే 26 బంతుల్లోనే 52 పరుగులు సాధించి, ఆరు సిక్సర్లు బాదాడు. మరో ఎండ్‌లో స్టువర్ట్ బిన్నీ 2 పరుగులతో నిలిచి ఉన్నాడు.ఇన్నింగ్స్ ప్రారంభంలో సచిన్ టెండూల్కర్ 42 పరుగులు చేయగా, అంబటి రాయుడు (5), పవన్ నేగి (14) త్వరగా అవుటయ్యారు. కానీ యువరాజ్ క్రీజులో ఉండటంతో భారత్ భారీ స్కోరుపై దృష్టి సారించింది. అతని దూకుడు బ్యాటింగ్ చూసి అభిమానులు 2007 సెమీ-ఫైనల్‌ను గుర్తు చేసుకున్నారు.షేన్ వాట్సన్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా మాస్టర్స్ టీమ్, యువరాజ్ దెబ్బకు పూర్తిగా నష్టపోయింది. డోహెర్టీ లెఫ్ట్-ఆర్మ్ స్పిన్ బౌలింగ్‌ను యువరాజ్ తునాతునకలు చేశాడు. 2007లో దర్బన్‌లో యువరాజ్ ఆస్ట్రేలియా బౌలింగ్‌ను చిత్తుచేసినట్లుగానే, ఈసారి కూడా అదే మజాను అభిమానులు ఆస్వాదించారు.

## పాకీలకు ఘోర అవమానం.. ఆ లీగ్ లో అమ్ముడుపోని 50 మంది ఆటగాళ్లు!



తాజా హండ్రెడ్ డ్రాఫ్ట్‌లో 50 మంది పాకిస్తాన్ ఆటగాళ్లు అమ్ముడుపోకపోవడం ఆ దేశ క్రికెట్‌కు భారీ దెబ్బ. పురుషుల విభాగంలో ఇమాద్ వసీం, షాదాబ్ ఖాన్, మహిళల విభాగంలో అలియా రియాజ్ లాంటి ఆటగాళ్లకు కూడా ఫ్రాంచైజీలు ఆసక్తి చూపలేదు. దీనికి తోడు, ఆర్థిక సంక్షోభంతో ఆటగాళ్ల ఫీజులను భారీగా తగ్గించింది. ఈ పరిస్థితులు పాకిస్తాన్ క్రికెట్ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.పాకిస్తాన్ క్రికెట్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిష్టను కోల్పోతుందా? తాజాగా జరిగిన "ది హండ్రెడ్" డ్రాఫ్ట్‌లో ఇది స్పష్టమైంది. మొత్తం 50 మంది పాకిస్తాన్ క్రికెటర్లు %-% 45 మంది పురుషులు, 5 మంది మహిళలు ఏ ఒక్క ఫ్రాంచైజీ ద్వారా ఎంపిక చేయబడలేదు. ఇది ఆ దేశ ఆటగాళ్లకు నిరాశ మిగిల్చింది. మహిళా క్రికెటర్ల విభాగంలో అలియా రియాజ్, ఫాతిమా సనా, యుస్రా అమీర్, ఇరామ్ జావేద్, జవేరియా రౌఫ్‌లకు ఎలాంటి అవకాశాలు రాలేదు. ఇక పురుషుల విభాగంలో ప్రముఖ క్రికెటర్లు ఇమాద్ వసీం, సైమ్ అయూబ్, షాదాబ్ ఖాన్, హసన్ అలీ కూడా చోటు దక్కించుకోలేదు. అయితే, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ నసీమ్ షా మాత్రం అత్యధిక ధరకు అమ్ముడయ్యాడు.ఇతర దేశాల క్రికెటర్లకు మాత్రం హండ్రెడ్ డ్రాఫ్ట్‌లో మంచి అవకాశాలు దక్కాయి. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ మైఖేల్ బ్రేస్-వెల్ లాంటి ఆటగాళ్లు మంచి ఒప్పందాలను పొందారు. నూర్ మాంచెస్టర్ ఒరిజినల్స్‌లో చేరగా, బ్రేస్‌వెల్‌ను సదరన్ బ్రేవ్ కొనుగోలు చేసింది. అదే సమయంలో, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ను లండన్ స్పిరిట్ తమ జట్టులోకి తీసుకుంది.

ఇక, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఆర్థికంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందనే వార్తలు బయటకొస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకునే క్రమంలో దేశీయ క్రికెట్‌లోని ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులను భారీగా తగ్గించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. నిర్ణయం మేరకు, రాబోయే నేషనల్ %ఌ%20 ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును మ్యాచ్‌కు 100,000 రూపాయల నుంచి కేవలం 10,000 రూపాయలకు తగ్గించింది. రిజర్వ్ ప్లేయర్లకు అయితే, ఒక్క మ్యాచ్‌కు కేవలం 5000 రూపాయల మాత్రమే ఇస్తారు. ఈ టోర్నమెంట్ మార్చి 14న ప్రారంభం కానుంది.ఈ ఫీజు కోతలు ఆటగాళ్లలో ఆందోళన రేకెత్తించాయి. అంతేకాకుండా, దేశీయ క్రికెట్ అభివృద్ధికి ఖర్చు చేయడాన్ని తగ్గించబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. మూలాల ప్రకారం, %ఖజదీ%లో దేశీయ క్రికెట్ అధిపతి అబ్దుల్లా ఖుర్రం నియాజీ గత కొంతకాలంగా దేశీయ ఆటగాళ్లకు అందుతున్న సదుపాయాలను తగ్గిస్తున్నట్లు సమాచారం.ఒకప్పటి లగ్జరీ హోటళ్ల బదులుగా, ఇప్పుడు ఆటగాళ్లకు సాదాసీదా వసతులు కల్పిస్తున్నారు. అంతేకాకుండా, విమాన ప్రయాణ సౌకర్యాలను కూడా తగ్గించేశారు. ఆటగాళ్ల ఫీజులు తగ్గించడమే కాకుండా, గత సీజన్‌లోని పెండింగ్ చెల్లింపులు కూడా ఇంకా పూర్తిగా విడుదల చేయలేదు.అదనంగా, విధానం ప్రకారం మాజీ టెస్ట్ క్రికెటర్లకు వర్తించాల్సిన వార్షిక పెన్షన్ పెంపును కూడా బోర్డు ఇంకా అమలు చేయలేదు. ఈ పరిస్థితులు పాకిస్తాన్ క్రికెట్‌లో ఆర్థిక ఇబ్బందులున్నాయని స్పష్టం చేస్తున్నాయి.

## చాహల్ కొత్త గర్ల్ ఫ్రెండ్ పై ధనశ్రీ ఎమోషనల్ రియాక్షన్!



యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ధనశ్రీ, సోషల్ మీడియాలో భావోద్వేగ రియాక్షన్ ఇచ్చిన తరువాత, చాహల్ ఆర్జే మహవాష్‌తో డేటింగ్ చేస్తున్నట్లు గాసిప్స్ వచ్చాయి. ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెట్టిన పోస్ట్ చాహల్‌పై వ్యంగ్యంగా ఉందని అభిమానులు భావించారు. ఇదే సమయంలో, ధనశ్రీ రూ. 60 కోట్లు అలిమనీ డిమాండ్ చేసిందని పుకార్లు వ్యాపించాయి, అయితే ఇది నిజం కాదని ఆమె కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు.భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. 2020లో వివాహం చేసుకున్న ఈ జంట, గత 18 నెలలుగా విడివిడిగా జీవిస్తున్నట్లు తెలుస్తోంది. విడాకుల కేసు విచారణలో ఉండగానే, చాహల్ పేరు మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఆర్జే మహవాష్‌తో డేటింగ్ చేస్తున్నట్లు గాసిప్‌లు వస్తుండగా, ధనశ్రీ ఎమోషనల్ రియాక్షన్ ఇచ్చింది. బుధవారం ముంబైలో జరిగిన అభిషేక్ బచ్చన్ నటించిన బి హ్యాపీ సినిమా స్క్రీనింగ్‌కి ధనశ్రీ హాజరైంది. ఈ ఈవెంట్ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడింది. మెరూన్, తెలుపు రంగు కో-ఆర్డ్ సెట్లో స్టైలిష్‌గా మెరిసిన ఆమె, చాలా సంతోషంగా ఫోటోగ్రాఫర్లతో మాట్లాడింది. అయితే, ఆమె ముఖంలో కొంత ఆలోచనాత్మకమైన భావం కనిపించింది.ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ వీడియోలో ధనశ్రీ, "నేను చాలా భావోద్వేగానికి గురయ్యాను" అని వ్యాఖ్యానించింది. ఈ మాటలు వినగానే అభిమానులు ఆమె మనస్థితిని గమనించి, విడాకుల ప్రక్రియలో ఆమె ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి ఇది నిదర్శనమని భావించారు.ఈ ఘటనకు ముందు ధనశ్రీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో, "మహిళలను నిందించడం ఎల్లప్పుడూ ఫ్యాషన్‌లో ఉంటుంది" అని రాసిన మెసేజ్‌ను షేర్ చేసింది. ఈ పోస్ట్ ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత వచ్చింది.ఆ మ్యాచ్‌లో యుజ్వేంద్ర చాహల్, ప్రముఖ ఆర్జే మహవాష్‌తో కలిసి కనిపించాడు. ఇది అభిమానుల మధ్య కొత్త చర్చకు దారి తీసింది. చాహల్ కొత్తగా డేటింగ్ చేస్తున్నాడా? అన్న ప్రశ్నలు విస్తృతంగా వ్యాపించాయి. దీంతో, ధనశ్రీ పెట్టిన రహస్య పోస్ట్ చాహల్‌పై వ్యంగ్యంగా ఉందని అనేక మంది భావించారు.ధనశ్రీ ఈ పోస్ట్ ఎందుకు పెట్టిందనే దానిపై రెండు విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరు ఇది చాహల్ కొత్త డేటింగ్ వార్తలపై ఆమె స్పందన అని అనుకుంటున్నారు. మరికొందరు, ఆమె తనపై జరుగుతున్న ట్రోలింగ్‌కు ఇదో సమాధానం అని చెబుతున్నారు. విడాకుల ప్రకటన చేసినప్పటి నుండి ధనశ్రీపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు ఆమెను నెగెటివ్‌గా చూస్తున్నారు, మరికొందరు ఆమెను సపోర్ట్ చేస్తున్నారు. ఇటీవల, ధనశ్రీ వర్మ తన మాజీ భర్త యుజ్వేంద్ర చాహల్ నుండి రూ. 60 కోట్లు జీవనభృతి (అలిమనీ)గా కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఇది పూర్తిగా పుకారు మాత్రమే అని ఆమె కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## అత్యంత ఖరీదైన ప్లేయింగ్ XI.. ఇది చాలా కాస్ట్లీ గురూ!

2025 వేలంలో భారీగా బిడ్‌లు నమోదయ్యాయి. అత్యంత ఖరీదైన జట్టులో శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, బట్లర్, జోఫ్రా ఆర్చర్ వంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. మొత్తం 193.50 కోట్లతో అత్యంత ఖరీదైన ప్లేయింగ్ %శ×% రూపొందించబడింది. ఈ జట్టు వచ్చే సీజన్‌లో ఓ ఊపు ఊపడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. జోస్ బట్లర్ (రూ. 15.75 కోట్లు) విదేశీ ఆటగాడు, ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల నిపుణుడు. అతని శక్తివంతమైన హిట్టింగ్, వేగవంతమైన ఇన్నింగ్స్ ఓపెనింగ్‌కు కీలకం. బట్లర్ మంచి ఫామ్‌లో ఉంటే, మ్యాచ్‌ను ఒక్కరే గెలిపించగలడు.2025 వేలంలో క్రికెట్‌లోని అత్యుత్తమ ప్రతిభ ఉన్న ఆటగాళ్ల కోసం జట్లు పోటీపడటంతో అపూర్వమైన బిడ్‌లు వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బెస్ట్ ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు భారీగా ఖర్చు చేశాయి. ఈ నేపథ్యంలో, %ఖూా% 2025 అత్యంత ఖరీదైన ప్లేయింగ్ %శ×% జట్టు రూపుదిద్దుకుంది. ఈ జట్టులో 7 భారతీయ సూపర్‌స్టార్‌లు, 4 అంతర్జాతీయ గేమ్-ఛేంజర్‌లు ఉన్నారు. ఈ బలమైన టీమ్ మొత్తం విలువ రూ. 193.50 కోట్లు. ఇందులో ప్రతి ఆటగాడు తనదైన శైలిలో మ్యాచ్‌ను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు.ఓపెనర్లు: పవర్-ప్యాక్డ్ స్టార్టింగ్ జోడీజోస్ బట్లర్ (రూ. 15.75 కోట్లు) విదేశీ ఆటగాడు, ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల నిపుణుడు. అతని శక్తివంతమైన హిట్టింగ్, వేగవంతమైన ఇన్నింగ్స్ ఓపెనింగ్‌కు కీలకం. బట్లర్ మంచి ఫామ్‌లో ఉంటే, మ్యాచ్‌ను ఒక్కరే గెలిపించగలడు.కెఎల్ రాహుల్ (రూ. 14 కోట్లు) భారత ఆటగాడు, ఓపెనర్. ప్రశాంతంగా టెంపోను నిర్వహిస్తూ, స్థిరతను అందించగల ఆటగాడు. అతను బట్లర్‌కు పూర్తి స్థాయి సహకారం అందిస్తూ, భారీ భాగస్వామ్యాన్ని నిర్మించగలడు.మిడిల్-ఆర్డర్: స్టెబిలిటీ-పవర్ హిట్టింగ్‌శేయాస్ అయ్యర్ (రూ. 26.75 కోట్లు) నంబర్ 3 బ్యాటర్. అతను ఇన్నింగ్స్‌కు స్థిరత్వాన్ని అందిస్తూ, కీలక సమయాల్లో బాధ్యతను తీసుకుంటాడు. టాప్ ఆర్డర్‌లో నమ్మదగిన ఆటగాడు.షాన్ కిషన్ (రూ. 11.25 కోట్లు) ఎగిరిపడే బ్యాట్స్‌మెన్, నంబర్ 4లో బ్యాటింగ్ చేస్తూ,



స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ప్రత్యేకమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నాడు. మిడిల్ ఓవర్లలో వేగాన్ని పెంచే సామర్థ్యం ఈ జట్టుకు ప్లస్ పాయింట్.రిషబ్ పంత్ (రూ. 26 కోట్లు, కెప్టెన్, వికెట్ కీపర్) మిడిల్-ఆర్డర్‌లో కీలకమైన ఆటగాడు. అతని ఆట తీరులో ధైర్యం, దూకుడు కనిపిస్తాయి. కెప్టెన్‌గా కూడా అద్భుతమైన వ్యూహాలు అమలు చేయగలడు.మార్కస్ స్టోయినిస్ (రూ. 11 కోట్లు) విదేశీ ఆటగాడు, హార్డ్-హిట్టింగ్ బ్యాట్స్‌మెన్. చివరి ఓవర్లలో మ్యాచ్‌ను ఫినిష్ చేయగల సామర్థ్యం ఉంది. మీడియం-పేసర్‌గా కూడా సహాయపడతాడు.వెంకటేష్ అయ్యర్ (రూ. 23.75 కోట్లు) బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ నైపుణ్యాన్ని కలిగి ఉన్న ఆటగాడు. అతని ఆల్-రౌండ్ సామర్థ్యం టీమ్‌కు మెరుగైన సమతుల్యతను అందిస్తుంది.బౌలింగ్ దళం:జోఫ్రా ఆర్చర్ (రూ. 12.50 కోట్లు) విదేశీ ఆటగాడు, ఫాస్ట్ బౌలర్. అతని బౌలింగ్ వేగం, యార్కర్లు, బౌన్సర్లు, డెత్ ఓవర్లలో అతనిని కీలక ఆటగాడిగా మారుస్తాయి.యుజ్వేంద్ర చాహల్ (రూ. 18 కోట్లు) లెగ్-స్పిన్నర్, మిడిల్ ఓవర్లలో కీలక వికెట్లు తీసే సామర్థ్యం కలిగిన ఆటగాడు. ప్రత్యర్థి జట్టును ఒత్తిడిలో పెట్టగలడు. అర్ష్‌దీప్ సింగ్ (రూ. 18 కోట్లు) ఎడమచేతి పేస్ బౌలర్. ప్రత్యేకంగా డెత్ ఓవర్లలో అద్భుతమైన యార్కర్లతో పేస్ అటాక్‌ను బలోపేతం చేస్తాడు. ట్రెంట్ బౌల్ట్ (రూ. 12.50 కోట్లు) -విదేశీ ఆటగాడు, స్వింగ్ బౌలర్. పవర్‌ప్లే ఓవర్లలో వికెట్లు తీయగలడు. మొదటి 6 ఓవర్లలో ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి పెంచగలడు.

ఈ అత్యంత ఖరీదైన ప్లేయింగ్ బ్యాటింగ్, బౌలింగ్, ఆల్-రౌండ్ నైపుణ్యాలను సమతుల్యం చేస్తూ, %ఖూా% 2025లో అత్యంత శక్తివంతమైన జట్టుగా నిలుస్తుంది. %ఌ%20 క్రికెట్‌లో మ్యాచ్‌ను ఏ దశలోనైనా తిప్పగల ఆటగాళ్లతో ఈ జట్టు రూపుదిద్దుకుంది. వచ్చే సీజన్‌లో వీరి ప్రదర్శన ఎలా ఉండబోతుందో వేచి చూడాలి!

# తప్పనిసరి హాల్‌మార్కింగ్ పరిధిలోకి మరిన్ని జిల్లాలు.. తెలుగు రాష్ట్రాల్లో ఇక్కడే..



దిల్లీ: బంగారు నగలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరిచేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మరిన్ని జిల్లాలకు కేంద్రం వర్తింపజేసింది.మూడో దశలో భాగంగా 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 55 జిల్లాల్లో కొత్తగా అమల్లోకి తీసుకొచ్చింది. ఏపీ నుంచి 5, తెలంగాణలో 4 జిల్లాలు తాజాగా ఈ జాబితాలో చేరాయి. బంగారం స్వచ్ఛతను సూచించే హాల్‌మార్కింగ్‌ను 2021 జూన్ 16 వరకు స్వచ్ఛందంగా అమలు చేయాలని సూచించింది. ఆ తర్వాత నుంచి దశలవారీగా అమలు చేస్తూ వస్తోంది. మూడో దశతో దేశవ్యాప్తంగా 343 జిల్లాల్లో తప్పనిసరి నిబంధన అమల్లోకి వచ్చినట్లయ్యింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.2021 జూన్ 23న తొలుత 256 జిల్లాల్లో బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి నిబంధనను కేంద్రం తీసుకొచ్చింది. 2022 ఏప్రిల్ 4న నుంచి రెండో ఫేజ్‌లో భాగంగా 32 జిల్లాలను, తాజాగా 55 జిల్లాల్లో హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేశారు. హాల్‌మార్కింగ్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌ఈ నిబంధనను సమర్థంగా అమలు చేస్తోందని, రోజుకు సగటున 4 లక్షల బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ జరుగుతోందని కేంద్రం తెలిపింది. రిజిస్టర్డ్ జువెలర్స్ సంఖ్యతో పాటు పరీక్ష, హాల్ మార్కింగ్ కేంద్రాల సంఖ్య సైతం పెరిగిందని పేర్కొంది. బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వినియోగదారులు ఆభరణాల స్వచ్ఛతను ఆభరణంపై ఉండే హెచ్‌యూఐడీ ఎంటర్ చేసి తనిఖీ చేసుకోవచ్చని తెలిపింది. బీఐఎస్ కేర్ యాప్ డౌన్‌లోడ్స్ సైతం 2021-22లో 2.3 లక్షలుగా ఉండగా.. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి 12.4లక్షలకు చేరినట్లు వెల్లడించింది.బంగారు నగలకు తప్పనిసరిగా హాల్‌మార్క్ ఉండాలన్న నిబంధనను విస్తరించడంతో ఆంధ్రప్రదేశ్‌లో 17, తెలంగాణలో 12 జిల్లాల్లో ఈ నిబంధన అమల్లోకి వచ్చింది. తెలంగాణలో ఇది వరకు మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం జిల్లాలు మాత్రమే ఈ నిబంధన పరిధిలో ఉండేవి. ఇప్పుడు మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చింది. దీంతో తెలంగాణలో హాల్‌మార్క్ నిబంధన వర్తించే జిల్లాల సంఖ్య 12కి పెరిగింది. ఏపీలో ఇది వరకు ఈ నిబంధన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఉండేది. తాజాగా అన్నమయ్య, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్, నంద్యాల జిల్లాలను ఈ జాబితాలో చేర్చింది.

# బిజినెస్




## అంతర్జాతీయ ప్రతికూలతల్లోనూ రాణించిన మార్కెట్ సూచీలు!




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ముగిశాయి. దాదాపు ఈ వారం మొత్తం సూచీలు సానుకూలంగానే కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ..మన సూచీలు రాణించడం విశేషం. రూపాయి పతనం, ముడి చమురు ధరలు కలవరపెడుతున్నా సూచీలు మాత్రం ముందుకే పరుగులు తీశాయి. బ్యాంకింగ్, డిఫెన్స్, ప్రభుత్వరంగ సంస్థల షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి.ఉదయం సెన్సెక్స్ 66,381.43 దగ్గర నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 66,766.92 వద్ద గరిష్ఠాన్ని, 66,299.30 దగ్గర కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 333.35 పాయింట్ల లాభంతో 66,598.91 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ19,774.80 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,867.15- 19,727.05 మధ్య ట్రేడైంది. చివరకు 92.90 పాయింట్లు లాభపడి 19,819.95 దగ్గర ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.97 వద్ద నిలిచింది.సెన్సెక్స్ 30 సూచీలో ఎన్‌టీపీసీ, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, టైటన్, పవర్‌గ్రిడ్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, విప్రో, టీసీఎస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో స్థిరపడ్డాయి.మార్కెట్‌లోని ఇతర విషయాలు.. ల్యాండ్‌మార్క్ కార్స్ తమ డీలర్‌షిప్ నెట్‌వర్క్‌కు ఎంఅండ్‌ఎంను కూడా చేర్చింది. దీంతో కంపెనీ షేరు ఈరోజు 12.53 శాతం పెరిగి రూ.815 దగ్గర స్థిరపడింది. భారత్‌లో ఏఐ అభివృద్ధికి రిలయన్స్ ఇండస్ట్రీస్.. భాగస్వామ్యం కుదుర్చుకొంది. రిలయన్స్ షేరు ఈరోజు 0.78 శాతం పెరిగి రూ.2,451 దగ్గర ముగిసింది.దశలవారీగా ఉపసంహరించుకోవాలని ఆర్‌బీఐ నిర్ణయించిన నేపథ్యంలో బ్యాంకింగ్ స్టాక్స్ ఈరోజు రాణించాయి. క్యాటరింగ్ కాంట్రాక్ట్‌ను రైల్వేలు ఐఆర్‌సీటీసీకి అప్పగించాయి. ఐఆర్‌సీటీసీ షేరు ఈరోజు 2.50 శాతం పెరిగి రూ.724.90 దగ్గర స్థిరపడింది.

## డ్రాగన్ కొరికిన యాపిల్..! రెండు రోజుల్లో రూ.16 లక్షల కోట్లు ఆవిరి..!



అమెరికాటెక్ దిగ్గజం యాపిల్‌కు చైనా సెగ గట్టిగానే తాకింది. ఈ సంస్థ షేర్లు కేవలం రెండు రోజుల్లో 200 బిలియన్ డాలర్ల (రూ.16.63 లక్షల కోట్లు) మేరకు విలువ కోల్పోయాయి.ఇది కంపెనీ మొత్తం విలువలో సుమారు ఆరు శాతానికి సమానం. యాపిల్‌కు ఉన్న అతిపెద్ద మార్కెట్లలో చైనా కూడా ఒకటి. ఆ సంస్థ మొత్తం ఆదాయంలో 18 శాతం ఇక్కడి నుంచే వస్తుంది. దీంతోపాటు యాపిల్ ఫోన్ల ఉత్పత్తి సంస్థ ఫాక్స్‌కాన్‌కు చైనాలో అతిపెద్ద తయారీ యూనిట్ ఉంది. వాల్‌స్ట్రీట్‌లో అతిపెద్ద మార్కెట్ విలువ ఉన్న కంపెనీల్లో యాపిల్ కూడా ఒకటి. దీని మార్కెట్ విలువ 2.8 ట్రిలియన్ డాలర్లు.ఇటీవల చైనాలో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ ఆఫీసు పనులకు యాపిల్ ఐఫోన్లు సహా ఇతర ఏ విదేశీ బ్రాండ్ ఫోన్లూ వాడొద్దని సూచించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ బాంబు పేల్చింది. ఇక ప్రభుత్వ ఆధీనంలోని కంపెనీల ఉద్యోగులు కూడా యాపిల్ ఫోన్లను తీసుకురాకూడదని ఆదేశించే అవకాశం ఉందటూ ఆ మర్నాడే బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. సెప్టెంబర్ 12న ఐఫోన్-15 విడుదలకు ముందు వచ్చిన ఈ కథనాలు యాపిల్ పెట్టుబడిదారుల్లో భయాల్ని రేకెత్తించాయి. చైనా మాత్రం ఈ కథనాలపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.బీజింగ్-వాషింగ్టన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిలో తాజా కథనాలు ఆజ్యం పోశాయి. ఈ ఏడాది అమెరికా తన మిత్రదేశాలైన జపాన్, నెదర్లాండ్స్‌తో కలిసి చైనాకు చిప్ టెక్నాలజీ ఎగుమతులను నియంత్రించింది. దీనికి ప్రతిగా చైనా నుంచి పశ్చిమ దేశాల సెమీకండెక్టర్ పరిశ్రమకు సరఫరా అయ్యే రెండు కీలక పదార్థాల ఎగుమతులను డ్రాగన్ నిలువరించింది. దీంతో పాటు దేశీయ చిప్ పరిశ్రమను బలోపేతం చేయడానికి ఏకంగా 40 బిలియన్ డాలర్లను బీజింగ్ కేటాయించింది. అంతేకాదు.. ఇటీవల చైనాకు చెందిన హువావే సంస్థ అత్యాధునిక మేట్ 60 ప్రో ఫోన్‌ను ఆవిష్కరించింది. దీనిలో చైనాకు చెందిన ఎస్ఎంఐసీ తయారు చేసిన 5జీ కిరిన్ 9000ఎస్ ప్రాసెసర్‌ను వాడింది. ఈ పరిణామం చైనా టెక్నాలజీ పరిశ్రమలో మేలిమలుపుగా నిపుణులు పేర్కొంటున్నారు. ఇది కూడా యాపిల్ షేర్ల పతనానికి కారణమై ఉంటుందని చెబుతున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## అందానికి ఇది అవసరమే!



'అందానికి అద్దంలా ఉండాలి' అని అనుకోని అమ్మాయిలు ఎవరుంటారు చెప్పండి? అలాంటి తళతళలాడే అందం సొంతం కావడానికేగా మార్కెట్లో లభ్యమయ్యే రకరకాల ఉత్పత్తులు ప్రయత్నిస్తూ ఉంటారు.అవి కాస్త పక్కన పెడితే ఇంట్లో ఎప్పుడూ అందుబాటులో ఉండే ఆముదం కూడా సౌందర్య సంరక్షణకు తోడ్పడుతుందని మీకు తెలుసా? ఆముదం వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనాలున్నాయని విన్నాం కానీ.. అందంపరంగా ఎలా అని ఆలోచిస్తున్నారా? అదెలాగో చూద్దాం రండి.. స్నేహితులు, బంధువులు.. ఎవరైనా సరే- కాస్త జిడ్డు ముఖంతో కనపడగానే- 'ఏంటీ! ముఖానికి ఆముదం రాసుకున్నావా?' అని చాలా తేలికగా అనేస్తాం. కానీ ముఖానికి ఆముదం రాసుకోవడం వల్ల కూడా చాలా ప్రయోజనాలున్నాయట.. పెదవులకు..పొద్దున లేచినప్పుడు లేదా రాత్రి పడుకునే ముందు ఒక చుక్క ఆముదాన్ని పెదవులకు రాసుకుంటే కొద్ది రోజుల్లోనే లేలేత, కోమలమైన పెదవులు సొంతమవుతాయి. అంటే ఆముదం సహజసిద్ధమైన లిప్‌బామ్‌గా ఉపయోగపడుతుంది.గోళ్లు విరిగిపోకుండా..గోళ్లు పెంచుకుని చక్కటి నెయిల్ ఆర్ట్స్ వేసుకోవాలని ఉన్నా కొందరికి అది సాధ్యపడదు. ఎందుకంటే కాస్త పెరిగేసరికి గోళ్లు పెళుసుబారి విరిగిపోతాయి. మీరు కూడా ఈ సమస్యతో బాధపడుతున్నారా? అయితే రోజూ పడుకునే ముందు ఆముదంతో గోళ్లకు పది నిమిషాల పాటు మర్దన చేయండి. ఇలా కొద్ది రోజుల పాటు చేయడం వల్ల గోళ్లు గట్టిపడి విరిగిపోకుండా ఉంటాయి. అంతేకాదండోయ్.. రోజూ ఆముదం రాసుకోవడం వల్ల గరుకుగా ఉన్న చర్మం కూడా మృదువుగా మారిపోతుంది.సన్నని గీతలు పడకుండా..రోజూ ఆముదం రాసుకోవడం వల్ల చర్మానికి అవసరమైన స్థాయిలో తేమ అందుతుంది. ఫలితంగా చర్మం తాజాగా కనిపిస్తుంది. అలాగే తేమ తగ్గడం వల్ల ఏర్పడే సన్నని గీతలు కూడా తగ్గుముఖం పడతాయి. చర్మం ముడతలు పడకుండా చేయడానికి కూడా ఆముదం ఉపకరిస్తుంది. అందుకే దీన్ని 'యాంటీ ఏజింగ్' చికిత్సల్లో కూడా ఉపయోగిస్తూ ఉంటారు.చర్మ సంబంధిత సమస్యలకు కూడా..సాధారణంగా సూర్యరశ్మి వల్ల ఎదురయ్యే సన్‌బర్న్ సమస్యతో పాటు మొటిమలు, పొడిచర్మం, స్ట్రెచ్‌మార్క్స్.. మొదలైన వాటి నుంచి కూడా ఆముదం ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి చర్మ సంబంధిత సమస్యలు కూడా అంత తొందరగా దరి చేరవు. ఆముదానికుండే యాంటీ అలర్జిక్ గుణం వల్ల అలర్జీల బెడద కూడా ఉండదు. కనుబొమ్మలకు, రెప్పలకు..! కొంతమంది అమ్మాయిలకి కనుబొమ్మలు, రెప్పలు చాలా పలుచగా ఉంటాయి. ఇలాంటివారు రోజూ రాత్రి పడుకునే ముందు ఆముదాన్ని రాసుకోవడం వల్ల క్రమేపీ వాటిలో ఎదుగుదల ఉంటుంది.

## చర్మాన్ని హైడ్రేట్ చేసి మెరిసేలా చేసే డ్రైఫ్రూట్..!

### రోజూ తినడం వల్ల ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా..!



వాల్‌నట్స్ తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా, మెరుస్తూ ఉంటుంది. ఇందులో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఇ, జింక్ వంటి పోషకాలు చర్మానికి మేలు చేస్తాయి. ఈ పోషకాలు చర్మాన్ని హైడ్రేట్ చేసి, ముడతలను తగ్గిస్తాయి. రోజూ వాల్‌నట్స్ తినడం వల్ల చర్మం, శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. ఈ డ్రైఫ్రూట్ తినడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో తెలుసా..? రోజూ కొన్ని వాల్‌నట్స్ తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా, తక్కువ ముడతలతో మెరుస్తూ ఉండటమే కాకుండా.. అనేక ఇతర శరీర ప్రాముఖ్యతలు కూడా పొందవచ్చు. ఇవి ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఇ, విటమిన్ బి వంటి పోషకాలను కలిగి ఉంటాయి. ఈ పోషకాలు చర్మాన్ని హైడ్రేట్ చేసి దానిని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వాల్‌నట్స్ లో ఉన్న ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని లోతుగా మాయిశ్చరైజ్ చేస్తాయి. ఇది చలికాలంలో చర్మం పొడిబారకుండా ఉండటానికి సహాయపడుతుంది. చర్మం పొడిబారితే దానికి మరింత సమస్యలు తలెత్తుతాయి. కానీ వాల్‌నట్స్ ఈ పరిస్థితిని నివారించి చర్మం మృదువుగా, నిగనిగలాడుతూ ఉంచుతుంది.ఈ రోజుల్లో చాలామంది చిన్న వయస్సులోనే ముడతల సమస్యతో బాధపడుతున్నారు. వాల్‌నట్స్‌లో ఉన్న యాంటీఆక్సిడెంట్లు చర్మం వృద్ధాప్య సంకేతాల నుండి రక్షణ కల్పిస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చర్మం యవ్వనంగా, ముడతలు లేకుండా ఉండటానికి చాలా సహాయపడుతుంది.

మొటిమలు ఎక్కువగా ఉండే వారు వాల్‌నట్స్ తీసుకుంటే వారికి మంచి ఫలితాలు వస్తాయి. ఇందులో ఉన్న జింక్, చర్మంలో నూనె ఉత్పత్తిని నియంత్రించి మొటిమలు తగ్గించడంలో సహాయపడుతుంది. జింక్, చర్మంలో బ్యాక్టీరియా పెరగకుండా నియంత్రణ సాధిస్తుంది. దీంతో మొటిమల సమస్య తగ్గిపోతుంది.చర్మంపై మచ్చలు, నల్లటి వలయాలు పోవడం కోసం చాలామంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. వాల్‌నట్స్‌లో ఉన్న విటమిన్ ఇ, బి కాంప్లెక్స్, చర్మం సమానమైన రంగును అందించడంలో సహాయపడతాయి. ఇవి చర్మ ఛాయను మెరుగుపరచడం ద్వారా మచ్చలు తగ్గించి, చర్మాన్ని అందంగా తయారు చేస్తాయి.అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు రోజుకు 28 గ్రాముల వాల్‌నట్స్ తీసుకోవడం ద్వారా మీ చర్మం ఆరోగ్యం బాగుంటుంది. శరీరానికి ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కనీసం నాలుగు వాల్‌నట్స్ రోజూ నానబెట్టి తినడం, శరీరానికి, చర్మానికి మరిన్ని పోషకాలు అందించడానికి చాలా మంచిది. వాల్‌నట్స్ డైరెక్ట్‌గా కూడా తినొచ్చు, కానీ నానబెట్టి తినడం శరీరానికి మంచి ఫలితాలను అందిస్తుంది.

## బార్లీ వాటర్‌తో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..!

బార్లీ వాటర్ ఆరోగ్యకరమైన డ్రింక్ అంటున్నారు వైద్య నిపుణులు. ముఖ్యంగా మధుమేహ రోగులకు అనుకూలంగా ఉంటుందట. అలాగే బార్లీ వాటర్ తాగడం వల్ల బరువు తగ్గడంలో, జీర్ణక్రియ మెరుగుపరచడంలో, శక్తిని పెంచడంలో ఉపయోగంగా ఉంటుంది. మొత్తానికి బార్లీ ఆరోగ్యానికి మేలు చేసే రోజువారీ రీఫ్రెష్ డ్రింక్ అని నిపుణులు సూచిస్తున్నారు. బార్లీ వాటర్ ఆరోగ్యకరమైన శరీరానికి మంచి డ్రింక్. ఇది శరీరానికి రిఫ్రెష్ ఫీలింగ్ కలిగించడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మధుమేహ రోగుల కోసం బార్లీ వాటర్ తాగడం చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన జీవనానికి చాలా అవసరం. బార్లీ నీటిలో పుష్కలంగా ఉండే కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర లెవెల్స్ ఆకస్మికంగా పెరగకుండా నిరోధిస్తుంది. శాస్త్రవేత్తల అధ్యయనాలు బార్లీ వాటర్ తాగే వారిలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గినట్లు నిర్ధారించాయి.

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి బార్లీ వాటర్ మంచి చేస్తాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచి, గ్లూకోజ్ సమతులతను కాపాడుతుంది. బార్లీ నీరు శరీరాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇందులోని మూత్రవిసర్జన లక్షణాలు శరీరంలోని వ్యర్థాలు, విషపదార్థాలను బయటకు పంపడంలో కీలకమైనవి. బార్లీ నీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉండటంతో ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. బార్లీలో టోకోఫెరోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ పెరగడాన్ని నిరోధిస్తుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి, శరీరానికి అవసరమైన పుష్టికరమైన పదార్థాలను అందించడంలో సహాయపడుతుంది. బార్లీ వాటర్ కేవలం బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను మాత్రమే కాకుండా.. హృదయ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బార్లీ వాటర్ తాగడం బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ గుణాలు శరీరంలో కొవ్వు తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇది శరీరానికి అవసరమైన నీటిశాతం కల్పించడం ద్వారా రోజువారీ శక్తిని కూడా అందిస్తుంది.



# స్టార్ హీరోయిన్‌కు ఇదే చిట్ట చివరి ఛాన్స్

కొన్నేళ్ల పాటు టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా కెరీర్ ని సాగించింది పూజా హెగ్డే. టాలీవుడ్ అగ్ర హీరోలందరి సరసనా నటించింది. ప్రభాస్, చరణ్, ఎన్టీఆర్, మహేష్, నాగచైతన్య, అఖిల్ సహా టాప్ హీరోలు అవకాశాలిచ్చి ఎంకరేజ్ చేసారు. అయితే అనూహ్యంగా తన కెరీర్ డౌన్ ఫాల్ మొదలైంది. టాలీవుడ్ లో కొన్ని అవకాశాలు వచ్చినట్టే వచ్చి ముఖం చాటేసాయి. అదే సమయంలో పూజా తన స్టాఫ్ కి జీతభత్యాలు విలాసాల పేరుతో నిర్మాతల నుంచి భారీగా డబ్బు డిమాండ్ చేస్తోందని విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలన్న కేంద్ర మంత్రి కారణం ఏదైనా టాలీవుడ్ నుంచి పూజా అనూహ్యంగా ఎగ్జిట్ అయింది. కోలీవుడ్ లోను అగ్ర హీరోలు అవకాశాలిచ్చినా కానీ సరైన విజయం దక్కక రేసులో వెనకబడిపోయింది. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రమే నటిస్తోంది. అక్కడ కూడా అరకొర అవకాశాలే. రోషన్ ఆండ్రూస్ దర్శకత్వం వహించిన %-%దేవా%-%లో పూజాకు అవకాశం దక్కింది. ఇందులో షాహిద్ కపూర్ లాంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం లభించింది. కానీ ఇది కూడా తనకు అంతగా కలిసిరాదని అర్థమైపోతోంది. ఇందులో షాహిద్ డామినేషన్ ముందు ఏదీ నిలబడటం లేదు. ఇతర నటీనటులు అస్సలు కనిపించడం లేదు. అతడు రౌడీ పోలీస్ పాత్రలో ఇరగదీస్తున్నాడు. షాహిద్ గెటప్, డ్యాన్సులు, యాక్షన్, మాసిజం ప్రతిదీ విజువల్ గా హైలైట్ కావడంతో పూజా హెగ్డే అంతగా హైలైట్ కాలేదు. టోన్ డౌన్ గా చూపించడం చూస్తుంటే, ఈసారి కూడా తనకు గుర్తింపు దక్కడం కష్టమనే తేలిపోయింది. ఇటీవల భాసద్ మచ్చా అనే పాటను విడుదల చేశారు. దీనిలో షాహిద్ ఎనర్జిటిక్ స్టెప్పుల ముందు ఇంకేదీ నిలబడలేదు. అతడు బేసిగ్గానే అద్భుతమైన డ్యాన్సర్ కావడంతో ఇతర పాత్రలు హైలైట్ గా కనిపించడం లేదు. పూజా పాత్రను పూర్తిగా హైడ్ చేసినట్టుగా కనిపిస్తోంది. భారీ యాక్షన్ చిత్రం దేవా విజయం సాధిస్తే, అది పూజాకు మరో అవకాశం ఇస్తుంది. లేదంటే ఇదే చిట్టిచివరి అవకాశంగా భావించాల్సి ఉంటుంది.

## టెస్ట్ నుంచి నయన్ స్పెషల్ వీడియో



ఈ నేపథ్యంలో టెస్ట్ మూవీలో నయనతార పాత్రను పరిచయం చేస్తూ చిత్ర మేకర్స్ ఓ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. వరుస సినిమాలతో దూసుకెళ్తున్న నయనతార నటిస్తున్న తాజా చిత్రం టెస్ట్. ఈ సినిమాలో నయన్ కుముధ పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాతో శశికాంత్ దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం కానున్నాడు. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమా నేరుగా ఓటీటీలోకి రానుంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో టెస్ట్ ఏప్రిల్ 4 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో టెస్ట్ మూవీలో నయనతార పాత్రను పరిచయం చేస్తూ చిత్ర మేకర్స్ ఓ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. కుముధ కల ఏంటనే విషయాన్ని వివరిస్తూ రిలీజైన ఈ టీజర్‌కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ మూవీలో మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో నటించనుండగా, మీరా జాస్మిన్ కీలక పాత్రలో కనిపించనుంది. ప్రతి ఒక్కరి జీవితంలో కచ్చితంగా ఓ మలుపు ఉంటుంది. లైఫ్ లో అదే అసలైన టెస్ట్ అనే కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాకు ఫ్యామిలీ మ్యాన్ రచయిత సుమన్ కుమార్ కథ అందించారు. వైనాట్ స్టూడియోస్ నిర్మించిన ఈ సినిమాకు శక్తి శ్రీ గోపాలన్ సంగీతం ఇచ్చారు. చెన్నై స్టేడియంలో ఇండియన్ టీమ్ ఓ టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఆ మ్యాచ్ కారణంగా ముగ్గురి జీవితాలు ప్రభావితమౌతాయి. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన వాళ్లు ఎలాంటి ఇబ్బందుల్లో పడ్డారు? ఆ సమస్యలను వారు ఎలా అధిగమించారనే నేపథ్యంలో టెస్ట్ తెరకెక్కింది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ 2024 లోనే అయిపోయినప్పటికీ కొన్ని కారణాల వల్ల సినిమా రిలీజ్ పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. అందుకే సినిమాను థియేటర్లలో కాకుండా డైరెక్ట్ ఓటీటీలోనే రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ డిసైడైంది. నయనతార, మాధవన్, సిద్ధార్థ్ ముగ్గురూ మంచి యాక్టర్లవడంతో ఈ సినిమాపై మంచి అంచనాలున్నాయి.

## పెళ్లి, తిరుపతి, ముగ్గురు పిల్లలు...

# జాన్వీ ఫ్యూచర్ ప్లాన్ ఇదే



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలం అవుతోంది. టాలీవుడ్ ప్రేక్షకుల ఎదురు చూపులకు తెర దించుతూ 'దేవర' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్‌లో దక్కని హిట్ టాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి దక్కింది. జాన్వీ కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇంకా పలు తెలుగు సినిమాల నుంచి ఆఫర్‌లు వస్తున్నా ఈ అమ్మడు మాత్రం హిందీ సినిమాలపై ఎక్కువ దృష్టి పెట్టింది. ఇప్పటికే పలు సార్లు జాన్వీ కపూర్ తన పెళ్లి గురించి మాట్లాడింది. తాను తిరుపతిలో పెళ్లి చేసుకుంటాను అంటూ గతంలోనే జాన్వీ కపూర్ చెప్పుకొచ్చింది. తాజాగా కరణ్ జోహార్ టాక్ షోలో జాన్వీ కపూర్ మరోసారి పాల్గొంది. ఆ సమయంలో జాన్వీ కపూర్ మాట్లాడుతూ తాను పెళ్లి చేసుకోవాలని ఇప్పుడు అనుకోవడం లేదు. కానీ కచ్చితంగా తాను తిరుమలలో పెళ్లి చేసుకుని ముగ్గురు పిల్లలతో కలిసి తిరుమలలోనే సెటిల్ అవ్వాలి అన్నది కోరిక. పెళ్లి తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి భర్త, పిల్లలతో తిరుమలలో ఉంటూ, ప్రతి రోజూ అరటి ఆకులో అన్నం తింటూ, గోవిందా గోవిందా అని స్మరించుకుంటూ జీవితాన్ని సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను. ఆ సమయంలో మణిరత్నం సినిమాల్లోని సాంగ్స్ ఉండాలని ఆశ పడుతున్నాను అంది. జాన్వీ కపూర్ కి ముగ్గురు పిల్లల కోరిక విచిత్రంగా ఉందంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఎక్కువ శాతం మంది స్టార్స్, సెలబ్రిటీలు, సాదారణ జనాలు అంతా ఇద్దరు పిల్లలను కోరుకుంటున్నారు. కానీ జాన్వీ కపూర్ మాత్రం ముగ్గురు పిల్లలను కోరుకోవడం ఒకింత ఆశ్చర్యంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ కోరికల గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. హీరోయిన్‌గా మంచి జోరు మీదున్న జాన్వీ కపూర్ ఒక వయసు వచ్చి, ఆఫర్లు తగ్గిన తర్వాత సినిమా ఇండస్ట్రీకి దూరం అయ్యి పెళ్లి చేసుకుని తిరుమలలో జీవితాన్ని గడపడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అయితే ఫ్యామిలీతో ఆమె నిజంగానే తిరుమలలో ఉంటుందా అనేది అనుమానమే. జాన్వీ కపూర్ కి తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి అంటే చాలా ఇష్టం. తల్లి ఉన్నప్పుడు రెగ్యులర్‌గా వచ్చిన జాన్వీ, తల్లి చనిపోయిన తర్వాత కూడా రెగ్యులర్‌గా శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తూ ఉంటుంది. నెలలో ఒకసారి తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు సాంప్రదాయ లుక్‌లో రావడం, ఏదైనా ప్రత్యేక రోజుల్లోనూ ఆమె శ్రీవారిని దర్శించుకోవడం మనం చూస్తూనే ఉంటాం. సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు చాలా అరుదుగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటూ ఉంటారు. అయితే జాన్వీ కపూర్ మాత్రం రెగ్యులర్‌గా స్వామి వారిని దర్శించుకుంటూ ఉంటుంది. ఆమెకు ఉన్న భక్తిని చూస్తే ముచ్చటేస్తుందని కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటారు.




Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.